# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 11 జూన్ 2023


## వివాహిత బావిలో పడి మృతి



గాలివీడు, జూన్ 10ప్రభాతవార్త:

బావిలో పడి షాహీల్ తాజ్ (28) అనే మహిళ మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. గాలివీడు ఎస్ఐ వెంకటశివ కుమార్ కథనం మేరకు రాయచోటి పట్టణం రాముడు కాలనీకి చెందిన వల్లి రెండవ భార్య కన్నీరున్నీసా కుమార్తె షాహీల్ తాజ్ భర్త రియాజ్‌తో కుటుంబ కలహాల కారణంగా గత పది సంవత్సరాలుగా భర్త దూరంగా ఒంటరి జీవనం సాగిస్తోంది. తన ఐదు మంది సంతానాన్ని పోషించుకోవడం కోసం భవన నిర్మాణ కార్మికురాలిగా మారింది. ఇదే క్రమంలో శనివారం మండలంలోని సిసిపల్లె గ్రామ పంచాయతీ కడప వాండ్లపల్లెలో కూలీ పనులకు వెళ్లింది. మధ్యాహ్నం తోటి కూలీలతో కలిసి పక్కనే ఉన్న బావిలో ఈతకొట్టేందుకు వెళ్లారు. అయితే ప్రమాదవశాత్తు తన కుమారుడు నిజాం బావిలో మునిగిపోతుండగా రక్షించే ప్రయత్నంలో షాహీల్ తాజ్ మృత్యువాత పడినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రమాద ఘటనలో మృతురాలి కుమారుడు నిజాంను తోటి కూలీలు బావిలో నుండి సురక్షితంగా ప్రాణాలతో బయటకు తీసుకొచ్చినట్లు తెలిపారు. షాహీల్ తాజ్ మృతి పట్ల పలువురు స్థానికులు సందేహం వ్యక్తం చేసు ండగా, ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా లేక అనుమానస్పదమా అన్న విషయాలు పోలీసులు విచారణలో తెలియవలసి ఉంది. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## మహిళ దారుణ హత్య



రామసముద్రం జూన్ 10, ప్రభాతవార్త

హత్య కేసులో కీలక మలుపు. మండలంలో మహిళ దారుణ హత్య కు గురైన విషయం తెలిసిందే. కానీ ఈమె హత్య ఎవరు చేశారని ఆమె కూతురు శనివారం రామసముద్రం పోలీ సులుకు తెలిపిన విషయంలో మృతు రాలు లక్ష్మీ దేవమ్మ 55కు ధనలక్ష్మి అనే కూతురు వున్నది, ఈమెను 10 సంవత్సరాల క్రితం చౌడేపల్లి మండలంలోని గడ్డంవారిపల్లె పంచాయతీ, తెల్లనీల్లపల్లెలో కాపురం వున్న రెడ్డెప్పరెడ్డికి ఇచ్చి వివాహం జరిపించారు, వీరికి 5 సంవత్సరాల కుమార్తె మానసారెడ్డి వుంది, 4 సంవత్సరాల క్రితం ధనలక్ష్మి భర్త రెడ్డెప్పరెడ్డి అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. తర్వాత రామసముద్రం మండలం అరికెల పంచాయతీ గోసువారి పల్లికి చెందిన అంజన్ కుమార్ రెడ్డి అనే కొరియర్ బాయ్‌తో ఫేస్ బుక్ ద్వారా ధనలక్ష్మికి పరిచయం ఏర్పడిందని, కొద్దిరోజులు తర్వాత అతడు సైకో లాగ నామీద పేస్‌బుక్‌లో అసభ్యకరంగా పోస్టులు చేసినందుకు అతనిమీద చౌడేపల్లి పోలీస్ స్టేషన్లో రెండు మూడుసార్లు కేసు పెట్టి జైలుకు కూడా పంపించడం జరిగింది. తర్వాత నన్నే జైలుకు పంపిస్తారా అని నన్ను మా అమ్మ నాన్నను ముగ్గిరినీ చంపేస్తానని శుక్రవారం పథ కం ప్రకారం మా తండ్రి లేని సమయం చూసి మా అమ్మ లక్ష్మీ దేవమ్మను అతి కిరాతకంగా గొంతు కోసి చంపాడని, అతని మీద చర్య తీసుకుని ఉరిశిక్ష పడేలా చూడాలని విలపించింది.

# చీని పంటను పరిశీలించిన నారా లోకేష్

### పంటలు దిగుబడి లేదని రైతులు ఆవేదన - ధరలు పెరిగిపోవడంతో నష్టాలు తప్పడం లేదు

### - ఆదుకోవాలని రైతుల ఆవేదన - టీడీపీ అధికారంలోకి రాగానే రైతులకు న్యాయం

### - టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్





బద్వేలు/అట్లూరు, జూన్ 10 ప్రభాతవార్త :

టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శనివారం అట్లూరులో చీని పంటలను పరిశీలించి రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ టీడీపి అధికారంలోకి రాగానే ఈ ప్రాంత రైతాంగ సమస్యలపై ప్రణాళిక సిద్ధం చేసి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెడుతామన్నారు. ఈ యువగళం పాదయాత్ర ద్వారా రైతుల కష్టాలను అడుగడుగునా వినడమే కాకుండా వారు పడుతున్న ఇబ్బందులను గమనించడం జరిగిందని, ఇప్పటికే రైతులు నష్టపోవడమే కాకుండా అప్పుల దిశగా వ్యవసాయం సాగుతుందని వారు అన్నారు. దీనికి కారణం టీడీపి హయాంలో ఎరువులు, పురుగు మందులు తక్కువ ధరలకు ఇవ్వడమే కాకుండా సబ్సిడీ ద్వారా వ్యవసాయ పరికరాలు అందించి ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా కృషి చేశామన్నారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక రైతులకు అవసర మైన ఎరువులు, పురుగు మందుల రేట్లు పెంచడంతో వ్యవసాయా నికి ఖర్చు ఎక్కువైందని, పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ప్రతి రైతుకు అప్పులు తప్పలేదని, టీడీపి అధికారంలోకి రాగానే రైతులందరికీ సబ్సిడీ రూపంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ద్వారా రైతులకు సబ్సిడీ అందించి ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం ఇవ్వడంతో ఎంతో మంది రైతులు లాభాల దిశగా అడుగులు వేశారని, కానీ ఈ ప్రభుత్వం డ్రిప్ ఇరిగేషన్ విధానానికే స్వస్తి పలికిందని, కేవలం దోచుకునేందుకు మాత్రమే పెద్దలు ఉన్నారని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సొంత జిల్లాలో రైతులకు, ప్రజ లకు ఎలాంటి మేలు చేయలేదని, ఎక్కడే గానీ అభివృద్ధి లేదని, అడు గడుగునా సమస్యలు తప్ప పలానా పనికి శ్రీకారం చుట్టామని చెప్పుకునే ధైర్యం కూడా ఈ ప్రాంత ఎమ్మెల్యేలకు, నాయకులకు లేదన్నారు. కేవలం బటన్ నొక్కే కార్యక్రమంతో అమరావతి నుండి బయటికి రాకుండా ప్రజల కష్టాలు తెలుసుకోకుండా ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు దోచుకునేందుకు ఎలా సలహాలు, సూచనలు ఇవ్వాలనే దానిపై తర్జన భర్జన పడ్డారు తప్ప ఏలాంటి ప్రయోజనం లేదన్నారు. రెడ్డిపల్లె గ్రామంలో చీని పంటలను పరిశీలించి రైతు రామకృష్ణా రెడ్డితో మాట్లాడారు. ఎకరాకు 60 వేల రూపాయలు ఖర్చవుతుందని, 8 ఏళ్లుగా చెట్లు పెంచినప్పటికీ పెరిగిన రేట్లతో తమకు ఎలాంటి లాభం లేదన్నారు. ఎకరాకు 10 టన్నులు రావలసిన చీని 3 ఎకరాలలో పండించినా 8 టన్నులు రావడమే గగనంగా మారిందని వివరించారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ ఖచ్చితంగా టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే మిషన్ రాయలసీమ ద్వారా ఈ ప్రాంత రైతాంగ సమస్యలన్నీ పరిష్కరించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడమే లక్ష్యంగా తెలుగుదేశం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అలాగే జ్యూస్ ఫ్యాక్టరీ, కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేస్తామని, దీని కోసం చీని పంటలను ప్రోత్సహించే విధంగా ఈ ప్రాంత రైతులకు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో ఇచ్చిన విధంగా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి ప్రతి రైతుకు సబ్సిడీ ద్వారా డ్రిప్ అందిస్తామన్నారు. త్వరలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అని, జగన్ ఇంటికెళ్ళడం తథ్యం అని, తరువాత చీని రైతులను ఆదుకోవడంతో పాటు ఈ ప్రాంతం అంతా పర్యటించి రైతు సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి, టీడీపీ నాయకులు కైవల్యా రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ పాపుదిప్పు మల్లిఖార్జున రెడ్డి, రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, బోవిళ్ల విష్ణువర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, టీడీపి నాయకులు నందగోపాల్ రెడ్డి, కొత్తపు మునిరెడ్డి, బద్వేలు నాయకులు వెంగల్‌రెడ్డి, కొంకుల రాంబాబు, గంగసాని వేణుగోపాల్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, నాగిరెడ్డి జనార్ధన్ రెడ్డి, ఓబులాపురం రాజశేఖర్, ఝాన్సీ, అబ్రహాం, మిత్తికాయల రమణ, ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాష (బిగ్‌బాస్), జహంగీర్, కృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితర బద్వేలు, గోపవరం, అట్లూరు మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







### నారా లోకేష్‌ను కలిసిన

## ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి

బద్వేలు, జూన్ 10 ప్రభాతవార్త :



నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి.

యువగళం పాదయాత్ర బద్వేలు నియోజకవర్గంలోని అట్లూరు క్రాస్ రోడ్‌కు చేరుకోవడంతో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాజీ మంత్రి నారా లోకేష్ కు సాదర స్వాగతం పలుకుతూ ప్రత్యేకంగా సన్మానించారు. బద్వేలు నియోజకవర్గంలో పాదయాత్ర ముగింపు అయిన వెంటనే నెల్లూరు జిల్లాలోకి అడుగుపెట్టగానే మొదటగా వచ్చేది ఉదయగిరి నియోజకవర్గం అయినందున ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నారా లోకేష్‌తో కలిసి సంభాషణ కలిపారు. ఇక రెండు, మూడు రోజులలోనే ఉదయగిరి నియోజకవర్గంలో అడుగు పెడుతున్న సందర్భంగా నారా లోకేష్ పర్యటనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ముందుగా లోకేష్‌తో కలిసి మాట్లాడి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి రావడంతో నెల్లూరు జిల్లా రాజకీయాలలో ప్రకంపనలు మొదలయ్యాయి. బద్వేలు నియోజకవర్గంలో కూడా భారీగా బంధు వర్గం ఉండడమే కాకుండా ఇక్కడ నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండడం వలన నారా లోకేష్‌తో కలిసి పాదయాత్ర చేయడమే కాకుండా నెల్లూరు జిల్లాలోకి స్వాగతం పలికేందుకు వచ్చినట్లు తెలిసింది. దీంతో బద్వేలు టీడీపీ నాయకులు, కార్యకర్తలలో కూడా ఉత్సాహం రెట్టింపు అయింది. ఇప్పటికే నియోజకవర్గంలో అడుగు పెట్టిన నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ స్వాగతం ఏర్పాట్లు చేస్తుంటు ఇటువంటి సందర్భంలో బద్వేలుకు ఆనుకొని ఉన్న నియోజకవర్గం ఉదయగిరి కావడంతో భారీ స్వాగత ఏర్పాట్లపై మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నిమగ్నమైనట్లు తెలిసింది.

## ప్రజలకు విద్యుత్ షాక్ ఇస్తున్న వైసిపి ప్రభుత్వం

### వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి 7 సార్లు పెరిగిన విద్యుత్ చార్జీలు

### ప్రభుత్వ నిర్వహణ లోపంతో ప్రజలకు తప్పని విద్యుత్ కష్టాలు

### రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి విద్యుత్ షాక్ ఇవ్వాలంటున్న ప్రజలు

### మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి

రాయచోటి, జూన్ 10 ప్రభాతవార్త :



వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడంతో రాష్ట్రంలోని రైతులతో పాటు ప్రజలు తీవ్ర విద్యుత్ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం అయినా స్థానిక బోస్ నగర్ లోని టిడిపి నూతన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 2016 సంవత్సరం నాటికి గుజరాత్ తర్వాత గ్రామీణ ప్రాంతాలలో 100 శాతం విద్యుత్ సరఫరా చేసిన రాష్ట్రంగా ఏపీ నిలిచిందన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు 38 లక్షల కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇస్తే వైసిపి కేవలం 8 లక్షల కనెక్షన్లతో సరిపెట్టిందన్నారు. 2014 సంవత్సరంలో 9529 ఉన్న ఇన్స్టాల్ కెపాసిటీని 24,184 పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. 73 ఏళ్ల రాష్ట్ర చరిత్రలో 20 మంది ముఖ్యమంత్రులు 22,000 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తే ఒక్క చంద్రబాబు నాయుడు మాత్రమే అత్యధికంగా 15 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేసి చరిత్ర సృష్టించారన్నారు. టిడిపి హయాంలో ఒక్క రూపాయి కూడా విద్యుత్తు ఛార్జీలు పెంచలేదని,సైకో జగన్ అధికారంలోకి వచ్చాక ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి పేదలపై పెనుభారం మోపాలని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అయంలో 50 ఇంట్ల వరకు యూనిట్కు 1.45 ఉండగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 75 యూనిట్లకు 3 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రభుత్వం 369 కోట్ల భారాన్ని 1,47 వేల కోట్ల కుటుంబాలపై 14.65 వాణిజ్య,1.63 లక్షల హర్ష విద్యుత్ కనెక్షన్లను మోపిందన్నారు. అంతేగాక అంతేగాక అదనపు లోడ్ చార్జీల పేరుతో వినియోగదారులపై రూ. 2000 నుండి రూ.5000 వరకు భారాన్ని మోపుతూ ముక్కుపిండి మరి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కస్టమర్ చార్జీల పేరుతో ప్రభుత్వం రైతుల నుంచి నెలకు 30 దోచుకుంటుందని, ఇది రైతు వ్యతిరేక చర్య అన్నారు. కేంద్రం తీసుకున్న రైతు వ్యతిరేక నిర్ణయాలకును తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుంటే జగన్ రెడ్డి మాత్రం తనపై ఉన్న కేసుల నుంచి బయటపడేందుకు కేంద్రం నిర్ణయాలకు వంతపాడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వాన్ని నిర్వహణ లోపంతో 2022 ఏప్రిల్ నెలలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంక్షోభంలో చిక్కుకుందన్నారు జనులకు బకాయిలు పెండింగ్ లో ఉన్నందున రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2022 ఏప్రిల్ నాటికి ఏపీ ప్రభుత్వం విద్యాసించుకున్న రెన్యూవల్ ఎనర్జీ లక్ష్యాలలో 50% కూడా పూర్తి చేయలేకపోయిందన్నారు.డిస్కంలో సగటు విద్యుత్ ధర యూనిట్ కు రూ.4.75 లు ఉండగా జగన్ ప్రభుత్వం మాత్రం బహిరంగ మార్కెట్లరూ.8.77 లు వెచ్చించి విద్యుత్ కొనుగోలు చేసిందన్నారు.దీంతో 2019 నుండి 2022 వరకు ఏడాదికి గాను 600 కోట్లు భారం ప్రజలపై పడిందన్నారు.టిడిపి ప్రభుత్వంలో 2015 నుండి 19 వరకు రాష్ట్రంలో విద్యుత్ అవసరాల కోసం రూ.20,246 కోట్లు ఖర్చు చేయగా ఈ ప్రభుత్వం 2019 నుండి 2023 మధ్య కాలంలో ప్రజల నుండి భారీ మొత్తంలో విద్యుత్ తారీఫ్ లు,జరిమానాలు వసూలు చేసినప్పటికీ కూడా కేవలం రూ.25.367 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. రాష్ట్రంలో 4400 మెగావాట్ల సోలార్ పవర్ ఉండగా అందులో టిడిపి ప్రభుత్వం రూ.12800 కోట్లు పెట్టుబడులు పెట్టి 3200 మెగావాట్ల సోలార్ పవర్‌ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. చంద్రబాబు హయాంలో మిగులు విద్యుత్ సాధించిన దక్షిణ భారతదేశంలో ఏపీ మొదటి స్థానంలో ఉండేదన్నారు.అలాగే నీతి అయోగ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ప్రిపేర్డ్నెస్ ఇండెక్స్ లో కూడా అగ్రగామిగా నిలిచిందన్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి అసమర్థత కారణంగా విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచడంతో రాష్ట్రం నుండి ఎన్నో పరిశ్రమలు వదిలి వెళ్ళిపోతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని,రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష,లక్కిరెడ్డిపల్లి మండల టిడిపి అధ్యక్షులు జయరాం, సంబేపల్లి మండల నాయకులు మల్లు విష్ణువర్ధన్ రెడ్డి, కంకర నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాపై ఆరోపణలు నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా

### రాజంపేట ఎమ్మెల్యే మేడా


వార్త IVవ పేజీలో







## డికేటి రెగ్యులరైజేషన్ ప్రజలకు సువర్ణ అవకాశం

### 11,461 గృహాలు గుర్తింపు - ప్రజలకు ప్రజా ప్రతినిధులు అవగాహన కల్పించాలి

### సచివాలయాల ద్వారా రిజిష్ట్రేషన్లు - ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ

బద్వేలు, జూన్ 10 ప్రభాతవార్త :




పట్టణంలో డికేటి ఇళ్లు, స్థలాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, నేడు ప్రభుత్వం రెగ్యులరైజే షన్ పథకాన్ని బద్వేలుకు తెచ్చిన నేపథ్యంలో ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. శనివారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఆకుల వెంకట రమణ అధ్యక్షతన డికేటిల రెగ్యులరైజేషన్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ 2004 లోనే పట్టణంలోని డికేటి ఇళ్లు, స్థలాలు రెగ్యులరైజేషన్ చేసేందుకు అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డితో చర్చించి వాటిపైన ఆలోచించేలా చేశారన్నారు. కానీ నేడు ఆర్డీవో వెంకట రమణ ప్రత్యేక దృష్టితో ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ జిల్లా అధికారులతో ఒకటికి రెండు సార్లు సమావేశమై వారి సలహాలు, సూచనలు తీసుకొని బద్వేలుకు ఈ రెగ్యులరైజేషన్ జీవోను తీసుకురావడం అభినందనీయం అన్నారు. దాదాపు 25 వేల గృహాలను గుర్తించగా వాటిలో 11461 గృహాలను రెగ్యులరైజేషన్ చేసే విధానానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ పథకం ద్వారా ఇంటిలో ఒకరికి మాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తామని అధికారులు చెప్పిన నేపథ్యంలో రెండో ఇంటికి కూడా అవకాశం వచ్చేలా చూడాలని సూచించామన్నారు. ఎందుకంటే ఇక్కడ వారి పిల్లల కోసం ఉన్న డబ్బులను ఇతరులకు ఇవ్వలేక ఇళ్లు కొనుగోలు చేసిన విధానం ప్రకారం ఒక పేరుతో ఒక్కరికే కాకుండా రెండో దానికి కూడా అవకాశం ఇవ్వాలని విన్నవించడం జరిగిందన్నారు. 35 వార్డులలోని ప్రజా ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించేలా బాధ్యతగా తీసుకొని రెగ్యులరైజేషన్ చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ ప్రక్రియ 3 నెలల్లో పూర్తయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఆర్డీవో ఆకుల వెంకట రమణ మాట్లాడుతూ ఈ రెగ్యులరైజేషన్ విధానం ద్వారా అనేక మంది డికేటీల్లో ఇళ్లు పొందిన వారికి మంచి అవకాశం అని, 2 సెంట్లు డికేటిలో ఇళ్లు నిర్మించుకున్న వారికి ఉచితం అని, 2 సెంట్లు తరువాత 4 సెంట్ల వరకు సబ్ రిజిస్ట్రేషన్ మార్కెట్ వాల్యు ప్రకారం సగం వంతున చెల్లించాలని, 4 నుండి 6 సెంట్ల వరకు మార్కెట్ విలువకు సమానంగా కడుతూ, 6 నుండి 10 సెంట్ల వరకు రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువకు 1.5 రేటు చెల్లించే విధంగా రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ రెగ్యులరైజేషన్ కుంటలు, చెరువులు, పోరంబోకు స్థలాలు, రహదారులలో నిర్మించిన వాటికి రెగ్యులర్ చేయరని, వారి ఆధీనంలో ఉండి గతంలో పట్టాలు పొందిన వారు లేదా ఇళ్లు నిర్మించుకొని ఉన్నవారు లేదా అగ్రిమెంట్ ద్వారా నిర్మించుకున్న వారిని పరిశీలనలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే వాటి రూపకల్పనకు అన్నీ సిద్ధం చేశామని, సచివాలయం ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుందని, మార్కెట్ విలువను గుర్తించి జిల్లా కలెక్టర్‌కు డిడి అందజేసిన తదుపరి రెగ్యులరైజేషన్ జరుగుతుందన్నారు. వీటి తరువాత మిగిలిన ప్లాన్ ప్రకారం స్థలాలపై దృష్టి పెడుతామన్నారు. ఈ కార్యక్రమంలో అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ యర్రగొల్ల గోపాలస్వామి, కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, బద్వేలు, గోపవరం మండల తహాసీల్దార్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలను ఢీకొన్న బోలేరా

### ఒకరు దుర్మరణం, నలుగురికి గాయాలు

మదనపల్లెక్రైం, జూన్ 10 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మునివేలు (ఫైల్‌ఫోటో), గాయపడిన విజయలక్ష్మి

మదనపల్లె - తిరుపతి జాతీయ రహదారిపై శనివారం జరిగినరోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందగా, మరో నలుగురు గాయపడ్డారు. తిరుపతి నుంచి మదనపల్లె వైపు వస్తున్న బోలేరో వాహనం రెండు ద్విచక్రవాహనాలను ఢీకొంది. ఈ ప్రమాదంలో మదనపల్లెకు చెందిన మునివేలు (62) మృతి చెందగా, అతని భార్య విజయలక్ష్మి (56), కుమార్తె ప్రసూనా (22), అనంతపురం జిల్లాకు చెందిన రాజారెడ్డి (60), రెడ్డిమంజూ (40)లు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణం బాలాజీనగర్‌కు చెందిన మునివేలు కూలీపనులు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఇతను భార్య విజయలక్ష్మి, కుమార్తె ప్రసూనాతో కలిసి ద్విచక్రవాహనంలో సిటిఎంలో వున్న బంధువుల ఇంటికి బయలుదేరారు. అలాగే అనంతపురం జిల్లా గొడ్డుపల్లికి చెందిన రాజారెడ్డి, రెడ్డిమంజులు ద్విచక్రవాహనంలో ఓబిరెడ్డిగారిపల్లికి బయలుదేరారు. ఈ రెండు వాహనాలు మదనపల్లె రూరల్ మండలం పోతబోలు పంచాయితీ కొత్తపేట వద్ద వెళుతుండగా ఎదురుగా వస్తున్న బోలోరో వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో మునివేలు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మిగిలిన నలుగురు గాయపడ్డారు. గాయపడిన వీరిని 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. చికిత్సలు చేసిన వైద్యులు విజయలక్ష్మి, ప్రసూనాలకు తీవ్రగాయాలు కావటంతో తిరుపతికి వెళ్లాలని రెఫర్ చేశారు. విషయం తెలుసుకున్న రూరల్ సిఐ సత్యనారాయణ సంఘటనా స్థలంకు చేరుకుని పరిశీలించారు. మృతదేహంను శవపరీక్షల నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## వేసవి సెలవులు విద్యార్థులకు తీయని అనుభూతి
### - ఎంపీడీవో శంకరయ్య



బి.కొత్తకోట, జూన్ 10, ప్రభాతవార్త:

విద్యార్థులకు ఈ వేసవి సెలవుల్లో గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరాల ద్వారా ఆటవిడుపుతో ఓ తీయని అనుభూతి మిగిల్చినట్లు ఎంపీడీవో శంకరయ్య తెలిపారు. శనివారం స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 8వ తేదీ నుంచి ఈనెల 10 వరకు గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాల ద్వారా విద్యార్థుల్లో పుస్తక పఠనం, పలు రకాల క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ఉత్సాహం పెంపొందుతుందన్నారు. మున్సిపల్ మేనేజర్ రమాదేవి మాట్లాడుతూ నేటి గ్రంథాలయాలు విద్యార్థులకు ప్రథమ సోపానాలుగా ఉపయోగపడతాయని వారు విద్యతో పాటు క్రీడలు, గ్రంథాలయాలలోని నీతి కథలు అవపోసన పట్టాలన్నారు. పిల్లలు బయట తిరగడకుండా గ్రంథాలయంలో స్పోకెన్ ఇంగ్లీష్, పలు రకాల విజ్ఞాన గ్రంథాలు పఠనం చేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. అలాగే ఈ క్యాంపులో పలు క్రీడలు నిత్యజీవితంలో కూడా అవలంబిస్తూ ఉంటే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. వేసవి శిబిరాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రత్యేకంగా రూ.50 సభ్యత్వం కల్పించే అవకాశం ఉందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వేసవి శిక్షణ శిబిరాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు వక్తలు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను శాలువ, పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈవో రెడ్డిశేఖర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అర్కటవేములను సందర్శించిన వైద్యబృందం

రాజుపాళెం,

జూన్10,ప్రభాతవవార్త



మండల పరిధిలోని అర్కట వేముల గ్రామాన్ని శనివారం వైద్యబృందం సదర్శించి అస్థ వ్యస్తకు గురైన గ్రామప్రజలను పరామర్శించారు. ఇటీవలన ఓఇంట జరి గిన పేరంటాల వేడుకలో పంచిపెట్టిన గుగ్గిళ్ళు తిని వాంతుల,విరోచనాలకు తో కుడుపు నొప్పితో అస్థవ్యస్తకు గురైన 22 మంది రాజుపాళెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరి వైద్యం పొంది కొందరు కొలుకొనగా మరికొందరిని జిల్లా వైద్యశాలకు రెఫర్ చేశారు. ఈవిషయమై జిలా ల్లవైద్యాధికారి ఖాధర్‌వల్లి, ఎపిడెమియాలజిస్టు ఖాజామోహిద్దీన్,డిప్యూటి డియం హెచ్ఓ శాంతికళలు అర్కటవేములలోని అస్థవ్యస్తకు గురైనవారిని పరామర్శించి వారి ఆరోగ్యపరిస్థితి గురించి ఆరా తీశారు.అవసరమనుకుంటే వైద్యశిబిరంను ఎర్పాటు చేసి వైద్యసేవలను అందించాలని మండల వైద్యాదికారులకు తెలిపారు. వేసవిలో ఎండతీవ్రతలను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యసూత్రాలను పాటించాలని తెలిపారు. గ్రామస్థాయిలో ఉన్న అరోగ్యసిబ్బంది ఎప్పటికి అప్పుడు అరోగ్యస్థితి గుర్తించి అధిగమించుటకు ప్రజలకు సూచనలు సలహాలు ఇవ్వాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు మంజుల,నిఖిల వైద్యసిబ్బంది,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణలకు దిగవద్దు



గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ వినోద్

వేంపల్లె, జూన్ 10, ప్రభాతవార్త :

చిన్న చిన్న సమస్యలకు ఘర్షణలకు దిగకుండా పోలీసుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు. సింహాద్రిపురం మండలంలోని ఫ్యాక్షన్ గ్రామాలైన దిద్దెకుంట, కసనూరు గ్రామాలను శనివారం ఆయన పరిశీలించారు. గ్రామస్థులను పిలిపించి ఎటువంటి తగాదాలకు ఆస్కారం ఉండకూడదని, ఎలాంటి సమస్యలున్నా పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రోషన్, సిబ్బంది పాల్గొన్నారు.

## రామకోటి జ్ఞాన యజ్ఞం



చిన్నమండెం, జూన్ 10ప్రభాతవార్త:

మండలంలోని పడమాటికోన గ్రామం తవటపల్లె వద్ద చిన్నమండెం, పెద్దమండెం ప్రధాన రహదారి పక్కన వెలసిన ఆంజనేయస్వామి గుడిలో శుక్ర, శనివారాలలో కమ్మపల్లె వాసి నాగసుబ్బయ్య, ప్రసాద్‌ల ఆధ్వర్యంలో రామకోటి జ్ఞాన యజ్ఞం కార్యక్రమం గ్రామస్థులతో కలసి భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి సీతారాముల చిత్ర చిటాన్ని ఊరేగించారు. శుక్రవారం ఉదయం నుండి శనివారం సూర్యోదయం వరకు వందలాది మంది భక్తుల ఆధ్వర్యంలో రామకోటి యజ్ఞాన్ని నిర్వహించారు. శనివారం కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రోడ్డు విస్తరణకు 5 రోజులు గడువు

పుల్లంపేట, జూన్ 10 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలో చిట్వేలి రోడ్డుకు ఇరువైపులా రోడ్డు విస్తరణలో భాగంగా ఆక్రమణలను తొలగించడానికి తహశీల్దారు 5 రోజుల పాటు గడువు ఇస్తూ నోటీసులను జారీ చేశారు. ఈనెల 8న జారీ చేసిన నోటీసులు 5 రోజులు తర్వాత ఎవరంతట వారు ఆక్రమణలు తొలగించుకోకుంటే జేసిబి, డోజర్‌లతో పడగొట్టాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఎవరు ఆక్రమణలో ఉన్న వాటిని తొలగించుకొని ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూసుకోవాలన్నారు

## కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సభ్యుడిగా సోమశేఖర్‌రెడ్డి

కలికిరి, జూన్ 10, ప్రభాతవార్త:



పీలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కమిటీ సభ్యునిగా ప్రముఖ న్యాయవాది బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు గౌతంలు ఆదేశాలు జారీ చేశారు. బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం పీలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సోమశేఖర్‌రెడ్డిని కోఆర్డినేటర్ సభ్యునిగా నియమించింది. ఈ సందర్భంగా సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి కోఆర్డినేటర్ సభ్యునిగా ఎంపిక చేయడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవడానికి కృషి చేస్తానన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు

గోపవరం,జూన్ 10 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి జేష్ట మాసం నాల్గవ శనివారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు.సమీప గ్రామాలనుంచి అదిక శాతం భక్తులు పాల్గొన్నారు.పీడ పిశాశాల భారిన పడి తీవ్ర ఇబ్బందులకు గురైన ఎంతో మంది అభాగ్యులకు శ్రీ స్వామి దర్శనంతో వారి జీవితంలోకి నూతన వెలుగు రేఖలు వ్యాప్తి చెందుతున్నాయి.అనంతరం కన్నుల పండుగగా స్వామి అలంకరణలను తిలకించారు.హాజరైన భక్తులకు తీర్ద ప్రసాదాలను అంద చేసారు.ఆలయ పూజారి శ్రీ పెంచలయ్య ఆద్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది.వీడియో కాల్ ద్వారా సుదూర ప్రాంతంలోని అనేక మంది భక్తులు స్వామిని దర్శించుకొన్నారు.దాతలు ఆలయం వద్ద అన్నదానానికి అవసరమైన ఆర్దిక సహాయాన్ని అందచేసారు.దీర్ఘకాలిక వ్యాదులతో భాదపడే వారు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దర్శనంతో ఉపశమనం కలుగుతుంది.కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నముక్కపల్లిలో న్యాయవిజ్ఞాన సదస్సు

కడప లీగల్, జూన్ 10, ప్రభాతవార్త:



ఖాజీపేట మండలం చిన్నముక్కపల్లిలో గల పునీల్ లారెన్స్ ఓల్డేజ్ హోంను అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జీ అడిషనల్ ఛార్జ్ సెక్రటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎం.ప్రదీప్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు వయోవృద్దుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 మరియు ఏపీ తల్లిదండ్రుల వయోవృద్దుల పోషణ సంక్షేమ నియమావళి 2011ను వివరించారు. పిల్లలు తమ తల్లిదండ్రుల పోషణ చూసుకోవాలని లేనిపక్షంలో శిక్షార్హులవుతారన్నారు. న్యాయ విజ్ఞాన మరియు న్యాయ సేవలకై ప్రతి ఆర్డీవో కార్యాలయంలో సంప్రదించవచ్చున్నారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబరు 14567ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు చెన్నయ్య, పారా లీగల్ వాలంటీరు అరుణ కుమారి, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

## నేడు 6వ తరగతి మోడల్ స్కూలు ప్రవేశ పరీక్ష

లక్కిరెడ్డిపల్లె, జూన్ 10, ప్రభాతవార్త:

2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆదివారం లక్కిరెడ్డిపల్లె ఏపీ మోడల్ స్కూలు నందు 6వ తరగతి ఎంట్రన్స్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష జరుగుతుందని పరీక్ష కేంద్రానికి గంట ముందు విద్యార్థులు, పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్‌తో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్‌పాయింట్ పెన్, పరీక్ష ప్యాడ్‌తో హాజరుకావాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ తప్పక హాజరుకావాలని కోరారు.

## పేదల సంక్షేమమే భారతీయ జనతా పార్టీ సొంతం
### మల్లెల శ్రావణ్ కుమార్ రెడ్డి



మైదుకూరు, జూన్ 10 ప్రభాతవార్త :

పేదల సంక్షేమమే భారతీయ జనతా పార్టీ సొంతమని జిల్లా యువమోర్చ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. 9 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రత కోసం ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన కేటాయింపులు అత్యుత్తమమని జిల్లా యువమోర్చ అధ్యక్షులు మల్లెల శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మైదుకూరు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అసెంబ్లీ స్థాయిలో సంయుక్త ఏడు మూర్చల ద్వారా సమ్మేళన కార్యక్రమంలో ఆయన ముఖ్య అధితిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు ఆహార భద్రత, మహిళల కోసం తీసుకువచ్చిన నూతన విధి విధానాలు స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పన, జాతీయ రహదారులు, గ్రామీణ రాష్ట్ర రహదారులు, సుపరిపాలన సంక్షేమ సేవ పాలన సాగిందని వాటిని ప్రజల లోనికి తీసుకొని వెళ్లాలని అన్నారు, ఈ సందర్భంగా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో మైదుకూరు మండలం యువ మోర్చా అధ్యక్షుడిగా మృదంగం కిషోర్ కుమార్ ను ఎన్నుకున్నారు, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా చిట్టేలు చెన్నకేశవులును, కాజీపేట మండలం రెడ్డెం సాయిరాం, ఆంజనేయుల రెడ్డిలకు పదవులు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మైదుకూరు కన్వీనర్ మాచునూరు సబ్బారాయుడు తోపాటు మండల అధ్యక్షులు రామకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రఓబుళరెడ్డి, లక్ష్మయ్య తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20న ఛలో విజయవాడను జయప్రదం చేయండి




వేంపల్లె, జూన్ 10, ప్రభాతవార్త :

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న ఛలో విజయవాడను జయప్రదం చేయాలని వేంపల్లె భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి చల్లా బాలాజి పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ అనుబంధ సంస్థ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. వేంపల్లె కార్మికుల అడ్డాలో వేంపల్లె భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఛలో విజయవాడ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి చల్లా బాలాజి, వర్కింగ్ ప్రెసిడెంట్ దస్తగిరి, కోశాధికారి నాగేశ్వరరావు, సిద్దయ్య, క్రిష్ణయ్య, చిన్నటోపీ, కార్పెంటర్ అంజిబాష, గంగరాజు, బాబు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రోప్‌స్కిప్పింగ్‌లో జ్ఞానాంభిక విద్యార్థుల ప్రతిభ

మదనపల్లెక్రైం, జూన్ 10

ప్రభాతవార్త :



పద్మశ్రీని అభినందిస్తున్న కరస్పాండెంట్ గురుప్రసాద్

జాతీయ స్థాయి రోప్‌స్కిప్పింగ్‌లో మదనపల్లెలోని శ్రీ జ్ఞానాంభిక కళాశాలకు చెందిన వి. పద్మశ్రీ ద్వితీయస్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించింది. అదే విధంగా 30సెకన్ల స్పీడ్‌లో మూడో స్థానంలో నిలిచి రజిత పతకాన్ని సాధించింది. ముంబైలోని జోగేశ్వరి ఎడ్యుకేషనల్ సొసైటి నందు ఇండియన్ రోప్‌స్కిప్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో పద్మశ్రీ అత్యుత్తమ ప్రతిభ చూపిందని కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్‌తెలిపారు. ఈ సందర్భంగా గురుప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినిని అభినందించారు. కోచ్ శరత్‌కుమార్ శిక్షణ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో రాణించడం కళాశాలకు గర్వకారణమని కొనియాడారు. ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి పథకాలు మరిన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థిని పద్మశ్రీని ప్రిన్సిపాల్‌తో పాటు పలువురు విద్యార్థులు అభినందించారు.

## జిల్లాపరిషత్ సమావేశంలో జడ్పిటిసి రామచంద్రారెడ్డి

రామసముద్రం, జూన్ 10 ప్రభాతవార్త :

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో మండల జడ్పిటిసి సిహెచ్. రామచంద్రారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో ఆయన మండలంలోని రైతులకు వేరుశెనగకాయలు అవసరం మేరా అందుబాటులో ఉంచామని, అంతేకాకుండా రైతులకు జిప్సం, జింక్ సల్ఫేట్ వంటి ఎరువులు అందుబాటులో ఉండేలా జిల్లా వ్యవసాయ అధికారిని కోరారు. విద్యుత్‌శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. నారిగానిపల్లె పంచాయితీ అల్చిపల్లిలో స్కూల్‌ను తెరిపించాలని విద్యాశాఖ అధికారికి తెలిపారు. మండలాన్ని డార్క్ ఏరియా తొలగించినందుకు మంత్రి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాసేవలో ప్రభుత్వం ఎమ్మెల్యే

నిమ్మనపల్లె, జూన్ 10 ప్రభాతవార్త:

ప్రజలందరూ మెచ్చుకునే విధంగా ఎల్లప్పుడూ ప్రజాసేవలో ప్రభుత్వం ఉందని ఇందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా నవరత్నాల్లో భాగంగా శనివారం నిమ్మనపల్లె మండలంలోని ముష్టూరు పంచాయితీలో గడప గడపకు ఎమ్మెల్యే నవాజ్‌బాషా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి కరపత్రాల ద్వారా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. ఈకార్యక్రమంలో మదనపల్లె మార్కెట్‌యార్డు ఛైర్మెన్ శ్రీనివాసులురెడ్డి, సింగల్‌విండో అధ్యక్షులు రెడ్డశేఖర్‌రెడ్డి, ఆర్‌బికే ఛైర్మెన్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు చెంద్రాయుడు, శశిధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, నాయకులు దొరారెడ్డి, మౌళా, ప్రకాష్‌రెడ్డి, ఎంపిడిఓ లీలామాధవి, ఎస్ఐ రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రూ.15లక్షలతో మురికి కాలువ నిర్మాణానికి భూమి పూజ



ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 10 ప్రభాతవార్త :

కొత్తపల్లె పంచాయతీ పరిధిలోవున్న లక్ష్మీనగర్ ఎదురుగా ఎన్జీవో కాలనీలో రూ.15లక్షల పంచాయతీ నిధులతో చేపట్టనున్న రోడ్డు పనులను శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డిలు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొనిరెడ్డి శవచంద్రారెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీలో ప్రజలకు అవసరమైన మౌలిక వవతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ లాంటి అనేక సౌకర్యాలు గత రెండు సంవత్సరములుగా చేస్తున్నామన్నారు. గత 40 సంవత్సరముల క్రితమే ఏర్పడిన ఎన్జీవో కాలనీలో గతంలో ఎవరు మురికి కాలువల నిర్మాణం చేయలేదని, ప్రస్తుము తాను దృష్టి కేంద్రీకరించి మురికి కాలువల నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అథారిటీ మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి నరసింహారెడ్డి, పాతకోట రామకృష్ణారెడ్డి, చెంచిరెడ్డి, వేంపల్లి సురేంద్రరెడ్డి , కల్లూరు నాగేందర్ రెడ్డి, యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, నాగరాజ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లెలో బాలక్రిష్ణ జన్మదిన వేడుకలు

వేంపల్లె, జూన్ 10,

ప్రభాతవార్త :



వేంపల్లెలోని తెదేపా కార్యాలయంలో శనివారం సినీహీరో నందమూరి బాలక్రిష్ణ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎస్ఎండి షబ్బీర్ మాట్లాడుతూ ఇప్పటి తెలుగు సినిమా ఇండస్ట్రీకి అగ్రజుడు అనడానికి నేటికీ పౌరాణికం, సాంఘికం, జానపదం, మేటి చిత్రాలలో నటిస్తూ తనకు తానే సాటి అని అగ్ర కథా నాయకుడిగా కొనసాగుతున్న తెదేపా ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ పుట్టిన రోజు సందర్భంగా మాజీ ఎంపిటీసీ, సీనియర్ నాయకుడు సంటెన్న కేకు కట్ చేయించి వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎల్బీర్ భాస్కర్‌రెడ్డి, నల్లగారి క్రిష్ణారెడ్డి, పివిరమణ, శ్రీరామ్‌రెడ్డి, మహేష్‌బాబు, గోటూరు నాగభూషణం, కత్తులూరు మల్లికార్జున, మహబూబ్‌షరీఫ్, ఎద్దుల కొండ్రాయుడు, మోహన్‌రెడ్డి, తిప్పారెడ్డి, పోతిరెడ్డి, యూత్ చైతన్య కార్మిక సంఘం ఆంజనేయులు, వెంకటేష్, సుబ్బరాయుడు, శేఖర్, శ్రీనివాసులు, వెంకటయ్య, నాగశేఖర్, ఓబుళరెడ్డి, నాగేష్, గౌస్, ఫయాజ్, కరిముల్లా, హబీబ్, అమానుల్లా, తదితులు పాల్గొన్నారు.

## టీడీపీలో అగ్రభాగాన దివ్యాంగుడు
### చంద్రబాబుచే షబ్బీర్ హుసేన్‌కు సత్కారం

కలికిరి, జూన్ 10, ప్రభాతవార్త:



రాజకీయ పార్టీలంటేనే కొందరికి ప్రాణం. పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేయడం కొందరి నైజం. పార్టీ నుంచి ఆర్థిక పరంగా ఏమీ ఆశించకుండా పార్టీ వైభవానికి కృషి చేయడం కొందరి ధర్మం. అలా శరీరానికే వైకల్యం. మనసుకు కాదంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న ఓ సామాన్య కార్యకర్త షబ్బీర్ హుసేన్ మండలంలోని మహల్‌కు చెందిన షేక్‌పాల్ షబ్బీర్ హుసేన్ తెదేపాకు వీరాభిమాని. ఆయన ఓ దివ్యాంగుడు అయినప్పటికీ తెదేపా బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి వెలకట్టలేనిది. షబ్బీర్ హుసేన్ సేవలు గుర్తించి పీలేరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి కలికిరి మండలం ఐటీడీపీ అధ్యక్షునిగా నియమించడం జరిగింది. షబ్బీర్ హుసేన్ 2500 మందితో టీడీపీ సభ్యత్వ నమోదు చేశాడు. తెదేపాకు సంబంధించి మాధ్యమాలలో ప్రచారం చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నాడు. శనివారం మంగళగిరిలో జరిగిన టీడీపీ కార్యకర్తలలో పార్టీ ఎంపిక చేసిన వారిలో ప్రతిభా స్థానం సంపాదించి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడిచే సత్కారం అందుకున్నాడు. ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెదేపా విజయఢంకా మోగించేందుకు కృషి చేస్తానన్నారు.

## బడిఈడు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన సమావేశం

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 10

ప్రభాతవార్త :



బడి ఈడు పిల్లలు అందరిని దగ్గరలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల ని 33 వార్డు కౌన్సిలర్ గాజుల శివజ్యోతి, సచివాలయ సిబ్బంది శనివారం ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రోజి వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు పాలగిరి బాబా, కాజా జైరుద్దీన్, రహమాన్ ఉర్దూ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దొంగల, దోపిడి రాజ్యం నడుస్తొంది
### జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి

మదనపల్లె, జూన్ 10

ప్రభాతవార్త :



రాష్ట్రంలో దొంగల, దోపిడి రాజ్యం నడుస్తొందని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్ చౌదరి తెలిపారు. శనివారం ఆయన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి పట్టణ సమీపంలోని బసినికొండలో వెలసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని ఆయన పాదాల చెంత 101 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకులు పవన్‌కళ్యాణ్ ఈనెల 14నుంచి వారాహీ యాత్ర చేపడుతారన్నారు. వారాహియాత్ర విజయవంతం అయ్యేందుకు తాను బసినికొండలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద 101 టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. వైసిపి విముక్తా ఆంధ్రప్రదేశ్, వైసిపి విముక్తా మదనపల్లె ధ్యేయంగా పవన్‌కళ్యాణ్ మరింత అడుగుల్లో నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడపా సురేంద్ర, జగదీష్, సనావుల్లా, తోట కళ్యాణ్, కుమార్, రెడ్డమ్మ, జనార్ధన్, అర్జున్, లక్ష్మీపతి, భరత్‌సింగ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు అన్నదానం

మదనపల్లె, జూన్ 10

ప్రభాతవార్త :



సినీనటుడు నందమూరి బాలక్రిష్ణ పుట్టినరోజు సందర్భంగా నీరుగట్టువారిపల్లెలోని అన్నా క్యాంటిన్‌వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ నందమూరి బాలక్రిష్ణ ప్రజాసేవకు అంకితమయ్యారని ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని కొనియాడారు. టిడిపి అధికారంలోకి వస్తే అన్నా క్యాంటిన్‌ను మళ్ళీ పునఃప్రారంభిస్తామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు భవానిప్రసాద్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినేపల్లి భాస్కర్, దొమ్మలపాటి యశ్వశ్విరాజ్, ఉత్తికొండ సురేష్, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

మదనపల్లెక్రైం, జూన్ 10 ప్రభాతవార్త :



తల్లిదండ్రుల మధ్య ఘర్షణలు జీర్ణించుకోలేని యువకుడు పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. చౌడేపల్లి మండలం మిట్టూరుకు చెందిన రమణప్ప, రత్నమ్మ దంపతుల కుమారుడు విజయకుమార్ (27) డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. అయితే రమణప్ప, రత్నమ్మలు తరచూ ఘర్షణలు పడేవారు. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం విడిపోయారు. తల్లిదండ్రులు విడిపోవటాన్ని జీర్ణించుకోలేని విజయకుమార్ శుక్రవారం రాత్రి పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు అతన్ని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్సలు కొనసాగిస్తుండగా, శనివారం ఉదయం మృతి చెందాడు. చౌడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కుమారుడి మరణవార్త తెలుసుకున్న తల్లిదండ్రులు ఆస్పత్రి వద్దకు చేరుకుని బోరున విలపించారు. మృతదేహంకు శవపరీక్షలు పూర్తిచేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

## క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వం ప్రోత్సాహకాలు
### డిఎస్‌డీఓ షేక్‌షఫి



మదనపల్లె, జూన్ 10 ప్రభాతవార్త :

క్రీడల్లో రాణించే క్రీడాకారులను ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సహకాలు అందిస్తున్నట్లు డిఎస్‌డీఓ షేక్ షఫి అన్నారు. శనివారం బిటికళాశాల మైదానంలో హాకీ వేసవి శిక్షణా శిబిరం ముగింపు సమావేశం జరిగింది. రూ.లక్ష విలువ చేసే హాకీ స్టిక్స్, మెటీరియల్స్‌ను క్రీడాకారులకు అందించారు. జిల్లాలో 50చోట్ల వేసవి శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నెలరోజులు పాఉట ఉదయం, సాయంత్రం హాకీలో మెలుకువలు నేర్పించినట్లు తెలిపారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ మదననపల్లె క్రీడలకు పుట్టినిల్లున్నారు. ఎంతోమంది క్రీడాకారులు ఉన్నతస్థాయికి చేరుకొలన్నా రు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాకీ కోచ్‌లు ప్రసాద్‌రెడ్డి, నౌషాద్, వైఎస్ఆర్ సిపి డాక్టర్ల విభాగం జిల్లా అధ్యక్షులు డాక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి, టౌన్‌బ్యాంకు సిఈఓ ప్రసాద్, నెమలి రమణరావు, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం క్రీడాకారులకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేశారు.

## వివేకానంద విగ్రహావిష్కరణ

మదనపల్లె, జూన్ 10

ప్రభాతవార్త :



స్థానిక జడ్పి ఉన్నత పాఠశాలలో శనివారం వాసవీక్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఐఈసి అధికారి క్రిష్ణమూర్తి ఆవిష్కరించారు. దాతల సహాయ సహకారాలతో వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షులు నరేంద్ర, కార్యదర్శి అశోకర్‌కుమార్, కోశాధికారి లక్ష్మీపతి, పాఠశాల హెచ్‌ఎంలు రెడ్డన్నశెట్టి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2న అరుణాచలంకు ప్రత్యేక బస్సులు

మదనపల్లె, జూన్ 10 ప్రభాతవార్త :

పౌర్ణమి పురస్కరించుకొని వచ్చేనెల 2న అరుణాచలంకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు వన్‌డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. రెండు అల్ట్రాడీలక్స్ బస్సులు, నాలుగు ఎక్స్‌ప్రెస్ బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు ముందుగానే ఆన్‌లైన్లఓ బస్సు సీట్లు రిజర్వేషన్ చేసుకోవాలని తెలిపారు. నాలుగు టికెట్లు కంటే ఎక్కువ టికెట్లు ఉంటే వారి వద్దకే వచ్చి టికెట్లు అందిస్తామన్నారు. ఆర్టీసి ప్రయానం సురక్షితమన్నారు.మరిన్ని వివరాలకు 7382875034, 7382875460నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## ప్రతి వ్యక్తికి క్రీడలు అవసరం: ఏఎస్ఓ

పీలేరు, జూన్ 10 ప్రభాతవార్తః



ప్రతి విద్యార్థికి క్రీడలు అవసరమని ఏఎస్ఓ రామమోహన్ అన్నారు. శనివా రం ఉదయం స్థానిక మదనపల్లె రోడ్డు లోని హోత్రి శ్రీ బ్యాడ్మింటన్ అకాడమీలో బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఏఎస్ఓ రామమోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులు దష్ట్యా మనం పీల్చుకునే గాలి, తినే ఆహారం అన్ని విషతుల్యం అయ్యాయని శారీరకంగాదఢంగా లేకపోతే వయసుతో సంబంధం లేకుండా అనారోగ్య పాలవుతున్నారన్నారు. క్రీడలలో రాణిస్తే శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఆనందం కలుగుతుందని అన్నారు. ఉద్యోగ అవకాశాలు కూడా మెండుగా ఉంటాయన్నారు. వేసవి శిక్షణ శజబిరంలో పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికల ను పార్టిసిఫేట్ సర్టిఫికేట్లు పంపినీ చేశారు. వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు టోర్నమెంటు నిర్వహించగా సింగిల్స్ విన్నర్ తాహీర్, రన్నర్‌గా రోహిత్ వర్మ సాత్విక్ జంట విన్నర్సుగా నిలిచారు. విజేతలకు అకాడమి స్థల దాత వంశీకష్ణ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. పై కార్యక్రమంలో హోత్రిశ్రీ అకాడమి నిర్వాహకులు, జాతీయ బా ్మడ్మింటన్ క్రీడాకారులు కోచ్ టి.ప్రభాకర్‌రెడ్డి, టి.హోత్రిశ్రీ అకాడమి ఈఓఆర్డీ జయమ్మ పాల్గొన్నారు.

## జ్ఞాపకార్థంగా రామాలయ నిర్మాణం విగ్రహ ప్రతిష్ట

### కన్నుల పండుగగా కళ్యాణోత్సవం

కేవి.పల్లె, జూన్ 10 ప్రభాతవార్తః



మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీ నారమాకులమిట్ట గ్రామంలో చిన్నరెడ్డి వారి సూర్యనారాయణరెడ్డి సతీమణి కీస్తుశేషులు శాంతకుమారి జ్ఞాపకార్థంగా రామాలయాన్ని నిర్మించారు. శనివారం ఆలయంలో శ్రీసీతారాముల వారి విగ్రహ ప్రతిష్ట చేశారు. అనంతరం శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా జరిపించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విచ్చేసి కళ్యాణోత్సవాన్ని తిలకించి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## జీవన శైలి వ్యాధులు అవగాహనతో అదుపు

### డాక్టర్ చంద్రశేఖర్

పీలేరు, జూన్ 10 ప్రభాతవార్తః



పల్లె, పట్టణం తేడా లేకుండా వేధిస్తున్న వ్యాధుల్లో అధిక శాతం నేడు జీవన శైలితో ముడిపడిన దీర్ఘకాలిక వ్యాధులేనని డాక్టర్ చం ద్రశేఖర్ నాయక్ తెలిపారు. శనివారం పట్టణంలోని కావలిపల్లె గ్రామ సచివాలయంలో ప్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్టులో భాగంగా డాక్టర్ చంద్రశేఖర్ ఆరోగ్య పరీక్షలు, చికిత్సలు అవసరమైన వారికి మందులు ఇచ్చి తరువాత జీవనశైలి వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలప అవగాహన కలి ్పంచారు. వ్యాధులు సోకిన వారు తగు ఆరోగ్య నియమాలను పాటించాలని లేనిచో శారీరక, మానసిక శక్తిని తగ్గించి మానవ సంబంధాలను అస్తవ్యస్తం చేయడమే కాకుండా ఆర్థిక పరిస్థితిని దెబ్బ తీస్తాయని అన్నారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు కుసుమ, ఏఎన్ఎం లక్ష్మీ, వెంకటరత్నం, ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొనా ్నరు

## ధరణి హోటల్ అధినేత జన్మదిన వేడుకలు

పీలేరు, జూన్ 10 ప్రభాతవార్తః



స్థానిక మండల కేంద్రంలోని మదన పల్లె రోడ్డులో ప్రముఖ హోటల్ ధరణి యాజమాని పులి సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు సంఘ నాయకులు పార్టీ కార్యకర్తలు కేకు కట్‌చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా హోటల్ అధినేత పులి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే గుణం ఉంటే ప్రజాధరణ పెరుగుతుందన్నారు. జన్మదిన వేడుకలు జరుపుకోవడం కన్నా జన్మ నిచ్చిన తల్లిదండ్రులను గుండెల్లో పెట్టి చూసుకోవడమే ఘనతని అప్పుడే మన జన్మకు సార్థకత ఉంటుందని తెలిపారు. సత్యనారాయణ గురించి పలువురు మాట్లాడుతూ కష్టకాలంలో ఎంతోమందికి అన్నం పెట్టి ఆదరించారని రెడ్డి సామాజిక సేవ సంఘాన్ని ఏర్పాటుచేసి పేదలను గుర్తించి పలు సేవా కార్యక్రమాలు జరిపిన ఘనత ఆయనదేనని కొనియాడారు. రెడ్డి సామాజిక నియోజకవర్గంలో పేదరిక విద్యార్థులకు విద్యా సామగ్రి, ఆర్థిక సాయం, బట్టలు సాయం చేయడంలో ఆయనకు ఆయనే సాటి అని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో రెడ్డిసామాజిక సంఘం గౌరవాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు న్యాయ సలహాదారులు రాంప్రసాద్‌రెడ్డి, తాతిరెడ్డి, సహదేవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, చింతపర్తి సర్పంచి శేషాద్రిరెడ్డి పాల్గొన్నారు.

## అండర్-18 బాల బాలికల జట్లు ఎంపిక

వాల్మీకిపురం, జూన్ 10 ప్రభాతవార్తః



స్థానిక ప్రభుత్వ పీవీసీ ఉన్నత పాఠశాల ఆవరణంలోని బాస్కెట్ కోర్టు ఆవరణంలో శనివారం జిల్లా అండర్-18 బాస్కెట్‌బాల్ బాలబాలికల జట్లు ఎంపిక వాల్మీకిపురం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చింతల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం జరిగిన బాస్కెట్‌బాల్ జిల్లా జట్టు ఎంపికకు ఉమ్మడి చిత్తూరు జిల్లాల నుంచి 100 మంది క్రీడాకారులు కాగా బాలికల జిల్లా జట్టుకు 14 మంది, బాలుర జిల్లా జట్టుకు 14 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 29, 30వ తేదీలలో నూజివీడులో జరిగే రాష్ట స్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో ఈరెండు జట్లు జిల్లా తరపున తలపడనున్నాయి ఎంపిక కార్యక్రమంలో సెక్రటరీ రవిచంద్ర, కోచ్ అంజిబాబు, సీనియర్ క్రీడాకారులు సుబ్రహ్మణ్యం సాయి భార్గవ్, పద్మనాభ, కిరణ్, ఉమ్మడి చిత్తూరు జిల్లా బాస్కెట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## దేశభక్తిని చాటిన మహనీయుడు పైడిమర్రి

వాల్మీకిపురం, జూన్ 10 ప్రభాతవార్తః



ప్రతిజ్ఞను రచించడం ద్వారా దేశభక్తిని జాతి సమైక్యతను చాటిన మహనీయుడు పైడిమర్రి వెంకట సుబ్బారావు అని స్థానిక మండల విద్యాధికారి వెంకటరత్నం అన్నారు. పైడిమర్రి జయంతిని పురస్కరించుకుని శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక పీవీసీ ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో పైడిమర్రి చిత్రపటానికి సంస్థ అధ్యక్షులు ప్రభుచరణ్‌లతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుచరణ్ మాట్లాడుతూ పైడిమర్రి 1916 జూన్ 10 నల్గొండ జిల్లాలోని అన్నెపర్తి గ్రామంలో జన్మించారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రరెడ్డి, సీఆర్పీలు విద్యార్తులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రలో జగన్‌రాజు

సిద్ధవటం జూన్ 10, ప్రభాతవార్త



లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర రాజంపేట నియోజక వర్గం లో గ్రాండ్ సక్సెస్ అయిందని సీనియర్ నేత జగన్ రాజు అన్నారు. శనివారం సిద్దవటం నుంచి ప్రారంభమైన పాద యాత్రలో లోకేష్ వెంట జగన్ రాజు పాల్గొన్నారు. ప్రజలు అడుగడుగునా లోకేష్‌కు బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలుగుదేశం మేనిఫెస్టో ప్రజల్లోకి పాకిపోయిందని, వైకాపా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసం ఇప్పుడిప్పుడు తెలుసుకుంటున్నారని అన్నారు. అధికార పక్షం అవినీతిని అక్రమాలను లోకేష్ పాదయాత్రలో ఎండగడుతుంటే ప్రజల్లో వచ్చిన స్పందన చూస్తే ఆ పార్టీ నేత ల పట్ల జనంలో ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమవుతుందన్నారు. ప్రజల్లో మార్పు ప్రారంభమైందన్నారు. తెలుగుదేశం పార్టీ విజయానికి వైకాపా పత నానికి నాంది అన్నారు

## ఇరుకు సందులో యువగళమా..?

### జడ్పీటీసీ ఉపాసి శ్రీకాంత్‌రెడ్డి



సిద్దవటం, జూన్ 10, ప్రభాతవార్త:

సిద్దవటం ప్రధాన రహదారి అసలే ఇరుకు సందని అలాంటి ఇరుకు సందులో నారా లోకేష్ సభను ఏర్పాటు చేసి సక్సెస్ అయినట్లు భావించడం సిగ్గు చేటని జడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. మండల కేంద్రమైన సిద్దవటంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్నది యువగళం కాదని యువ గరళమన్నారు. గతంలో నెల్లూరులో తన తండ్రి చంద్రబాబునాయుడు ఇరుకు సందులో సభను ఏర్పాటు చేశారని తొక్కిసలాటలో ప్రజల ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. ఆయన కూడా తండ్రి బాటలో పయనిస్తున్నాడన్నారు. నారా లోకేష్ పాదయాత్ర బహిరంగ సభ ఒక ఫ్లాప్ షోగా మిగిలిందన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మీరు ఎమ్మెల్యే కూడా కాపోయినా మీ తండ్రి సీఎంగాఉండి మీకు ఐదు శాఖలు మంత్రిని చేస్తే మీరు చేతకాని వాడివి కాబట్టి మంగళగిరిలో ఎమ్మెల్యేగా గెలవలేదన్న విషయం మరిచిపోయి మాట్లాడడం తగదన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసి డిపాజిట్లు రాని వ్యక్తి నీ పార్టీలో ఉన్నారని రాజంపేటలో ఉండి ఎన్నికల్లో పోటీ చేసే వాడు లేక కోడూరు నుంచి వచ్చిన వవారు పేపర్లో స్క్రిప్ట్ రాసిస్తే దాన్ని చదివి చెప్పడం తప్ప మీది మిడి మిడి జ్ఞానమన్నారు. కార్యక్రమంలో జగనన్న సచివాలయం కన్వీనర్ రాజ శేఖర్ రెడ్డి, బొగ్గిడివారిపల్లి ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల యూత్ కన్వీనర్ ఆలం కృష్ణ చైతన్య, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

## ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

ఓబులవారిపల్లె, జూన్ 10, ప్రభాతవార్త:



మండలంలోని బొమ్మవరం గ్రామానికి చెందిన ముసలయ్య గుండెపోటుతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు రూ.60వేలు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన కుమారుడు విద్య పరంగా ఆదుకొని విద్యా సామగ్రిని తన వంతు సహాయంగా ముందు ముందు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఫౌండేషన్ సృష్టికర్త వైసీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ముక్కా సాయివికాస్‌రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవే పరమావధిగా పని చేస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నామని తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయ కులు వేణుగోపాల్‌రెడ్డి, ఓపెన్ ఎంపీపీ గౌరీశంకర్ రాజు, భరత్‌కుమార్‌రెడ్డి, బొమ్మవరం నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## సీపీఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతులు ప్రారంభం



బ్రహ్మంగారి మఠం, జూన్ 10 ప్రభాతవార్త :

దేశ సమైఖ్యత, సమగ్రత కోసం సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని బ్రహ్మంగారి పార్కులో ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రెండో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చి నిరంకుశ పాసిస్ట్ చర్యలను ముమ్మరం చేసిందని, నల్లధనం వెలికి తీత, ఏడాదికి కోటి ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యారని, సాగు చట్టాల పేరుతో ఇటు రైతులను, అటు వినియోగదారులను ఏక కాలంలో నిలువు దోపిడీ చేసే చీకటి ఒప్పందాలను డిల్లీ రైతాంగ పోరాటం బద్దలు కొట్టి సాగు చట్టాలను రద్దు చేయిందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్ర, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, కె.సి.బాదుల్లా, పి.చంద్రశేఖర్, వేణుగోపాల్, సావంత్ సుధాకర్, వలరాజు, జకరయ్య, శివరాం, రాజు, మస్తాన్, షరీఫ్, బాలు, పి.వి. రమణ, రవికుమార్, ఇమ్మానియేల్, భాస్కర్, హృదయ నాధ్, ఐటిసియు కార్యదర్శి నాగసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## బొమ్మన ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### - లివా ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్ గాజుల నరసింహులు (బాబు)

బద్వేలు అర్బన్, జూన్ 10 ప్రభాతవార్త :



బద్వేలు నియోజకవర్గంలోనే కాకుం డా రాష్ట్ర స్థాయిలో నిరుపేద కుటుంబా లకు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు సైతం చేయూతనివ్వడంలో అనేక సంవత్సరాలుగా బొమ్మన ఫౌండేషన్ వ్యవ స్థాప కులు బొమ్మన సుబ్బరాయుడు ఎంతగానో కృషి చేయడం సంతోషకరమని లివా ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్ గాజుల నరసింహులు (బాబు), సత్యా టౌన్‌షిప్ అధినేత ఎస్.వి.సుబ్బారావు, ఆవులేటి శేఖర్ రాయల్, దర్శి వెంకటేశ్వర్లు, అమ్మ డ్రైవింగ్ స్కూల్ యజమాని కాల్వ నాగరాజ, గాజుల కుమార్, సీనియర్ ఉపాధ్యాయుడు రమణతో పాటు పలువురు అన్నారు. శనివారం బొమ్మన సుబ్బ రాయుడు జన్మదిన సందర్భంగా ఆవులేటి శేఖర్ రాయల్, రమణ ఆధ్వర్యంలో పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్నం మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద ప్రజల దాహార్తిని తీర్చుట కొరకు మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం సాయంత్రం పలువురు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి గజమాల, శాలువా కప్పి పలువురు బొమ్మన సుబ్బరాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బొమ్మన ఫౌండేషన్ ద్వారా అనేక మంది నిరుపేద కుటుంబాలకు చేయూత నివ్వడంలో ఎంతగానో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సిటీ మ్యాన్ టైలర్ దుంపల శ్రీనివాసులురెడ్డి, ఆవుల నారాయణ, మంచా నాగార్జున, తుమ్మలపెంట సుధాకర్, శ్రీనివాసులు, కొర్రపాటి మధుసూదన్‌రావు, సోమేసుల సుబ్రమణ్యం, సింగంశెట్టి వెంకటరమణ, హరీష్, బొమ్మన రాము, సుబ్రమణ్యం భారీ స్థాయిలో అభిమానులు పాల్గొన్నారు.

## మండిపల్లి ఆధ్వర్యంలో బాలయ్య జన్మదిన వేడుకలు

రాయచోటి టౌన్, జూన్ 10 ప్రభాతవార్త



రాయచోటి పట్టణంలోని మండిపల్లి భవన్‌లో ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ 63వ జన్మదిన సందర్భంగా టిడిపి నాయకులు జనం మెచ్చిన నేత మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం కక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రాంప్రసాద్ రెడ్డి మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు వారసత్వాన్ని పునికిపుచ్చుకొని నేటికీ ఆ వారసత్వాన్ని కొనసాగిస్తున్నది నందమూరి బాల కృష్ణ ఒక్కడే అని ఆయన అన్నారు. సామాజిక బాధ్యతగల వ్యక్తిగా ఆయన అనుసరిస్తున్న మార్గం పలువురికి ఆదర్శమని అలాంటి బాలయ్య పుట్టినరోజు వేడుకలు జరపడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆయన సినిమాల్లో హీరోగా నటిస్తూ ఎమ్మెల్యేగా ప్రజాసేవలో దూసుకుపోతున్న వ్యక్తి బాలకృష్ణ అని అన్నారు. హిందూపురం ఎమ్మెల్యేగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికోసం అన్నా క్యాంటీన్, ఎన్టీఆర్ ఆరోగ్య రథం పేరుతో నియోజకవర్గ ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందిస్తున్న వ్యక్తి బాలకృష్ణ అని అన్నారు. కార్యక్రమంలో చుట్టుపక్కల మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మండిపల్లి అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శం వాలంటరీ వ్యవస్థ..

### వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె, జూన్ 10, ప్రభాతవార్త:



సీఎం జగన్ తీసుకువచ్చిన సచివాలయ, వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన సంబేపల్లెలో మండల వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మీ అధ్యక్షతన జరిగిన సమా వేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులు వరుసగా మూడో ఏడాది ఇచ్చి సత్కరించిందన్నారు. వివక్ష, అవినీతికి తావులేకుండా వాలంటీర్ల వ్యవస్థ పని చేయాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. నవరత్నాల అమలులో భాగస్వామ్యం, రేషన్ డోర్ డెలివరీ, పెన్షన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు, రేషన్‌కార్డు మంజూరులో వాలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు.

**వాలంటీర్లకు తన ఏడాది జీతం అందించిన ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మీ..**

మండలంలోని గ్రామ సచివాలయ వాలంటీర్లకు డిప్ పద్ధతి ద్వారా ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మీ తన ఏడాది ఎంపీపీ జీతాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా వాలంటీర్లకు అందజేశారు. సచివాలయంలోని ఒక వాలంటీర్‌కు పురస్కారాన్ని అందజేశారు. వాలంటీర్లను ప్రోత్సహిస్తున్న ఎంపీపీ ఆవుల నాగశ్రీ లక్ష్మీ స్ఫూర్తిని ఎమ్మెల్యే అభినందించారు. ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ మాట్లాడుతూ కార్యకర్త, నాయకులకు లేని గౌరవం, విలువలు వాలంటీర్లకు ఇస్తున్నారన్న విషయాన్ని వాలంటీర్లు గుర్తుంచుకోవాలన్నారు. డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు చేరడేయడంలో వాలంటీర్ల పాత్ర కీలకంగా మారుతోందన్నారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ తీసుకొచ్చిన సచివాలయ, వాలంటరీ వ్యవస్థలు ఆద ర్శంగా నిలుస్తున్నాయన్నారు. మండల నాయకులు గొర్ల రమేష్‌రెడ్డి మాట్లాడు తూ జగన్‌పాలనలో అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాల లబ్ధి అందుతోం దన్నారు.

కార్యక్రమంలో మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ వడ్డీ వెంకట రమణారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్య క్షుడు వాసుదేవరెడ్డి, సర్పంచులు అంచల రామచంద్ర, మోహన్, అమర్‌నాథ్‌రెడ్డి, రఘునాథరెడ్డి, దండు నాగభూషణ్‌రెడ్డి, వెంకటరమణ నాయక్, పాల వెంకట రమణ నాయుడు, యువరాజు నాయుడు, నూర్, ఎంపీటీసీలు భద్రయ్య, శ్రీధర్ రెడ్డి, వరలక్ష్మి, రామరాజు, రఘు, మీసాల ఆంజనేయులు, నాయకులు వసంత్, శ్రీనివాసులరెడ్డి, ఎర్రపురెడ్డి బ్రహ్మ నందరెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, వాయల్పాటి ఆనంద్ రెడ్డి, కిశోర్‌రెడ్డి, కాకులపల్లె రమణా రెడ్డి, గొల్లపల్లె సుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ శివయ్య, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

## ఐటీడీపీ అబ్దుల్ నబీని అభినందించిన మాజీ సీఎం చంద్రబాబు

కమలాపురం, జూన్ 10, ప్రభాతవార్త:



విజయవాడలోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఐటీడీపీ సభ్యులను తెదేపా అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెదేపా సోషల్ మీడియా సభ్యులను అభినందించి పలువురికి ప్రశంసాపత్రాలను అందించారు. ఈ సందర్భంగా కమలాపురం నియోజకవర్గంలోని కమలాపురం పట్టణం ఐటీడీపీ సభ్యులుగా ఉన్న అబ్దుల్ నబీలను అభినందించారు. కమలాపురం నియోజక వర్గంలో బిట్టి ఆది, మణికంఠ, దర్బార్ బాషా, కమలాపురం పట్టణం అబ్దుల్‌నబీ మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి సహకారంతో మరింత ఐటీడీపీ సభ్యులుగా సేవలు అందించేదుకు ఈ అభినందన కార్యక్రమం మాకెంతో ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్ర ఐటీడీపీ నాయకుడు చింతకాలయ విజయ్‌కు కమలాపురం యువ నాయకులు పుత్తా చైతన్య రెడ్డి, లక్ష్మిరెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.

## భవిష్యత్తుకు గ్యారెంటీ తెదేపా..

కడప వైద్యవిభాగం, జూన్ 10, ప్రభాతవార్త:



రాష్ట్ర తెదేపా ఆదేశాల మేరకు శనివారం తెదేపా జిల్లా కార్యాలయంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కడప తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు ఆధ్వర్యంలో కడప నియోజకవర్గ పరిశీలకులు కరణం రామ్మోహన్ రావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశక్తి, యువగళం, అన్నదాత పథకం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి నీరు, పూర్ టు రిచ్ అనే పథకాలు ప్రజలందరికి తెలియ జేయాలని చెప్పి సూచించడం జరిగింది. జగన్‌మోహన్‌రెడ్డి జనాలకు చేస్తున్న అరాచకాలు, అన్యాయాలను ప్రజలకు వివరించి మనం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కార్యకర్తలు, నాయకులకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా జెండా రెప రెపలాడాలన్నారు. కార్యక్రమంలో డివిజన్, యూని ట్, క్లస్టర్, ఇన్‌ఛార్జిలు మరియు తెదేపా రాష్ట్ర నాయకులు, తెదేపా నగర నాయకులు, తెదేపా కుటుంబ సభ్యులు, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాలంబి ఆధ్వర్యంలో బాలయ్యబాబు జన్మదిన వేడుకలు

కడప వైద్యవిభాగం, జూన్ 10, ప్రభాతవార్త:



బాలయ్యబాబు జన్మదిన వేడుకలను జడ్పీ పక్కన గల ప్రేమాలయం వృద్ధాశ్రమంలో మహిళా నాయకురాలు మాలంబి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప టీడీపీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలయ్య బాగు హిందూపురం ఎమ్మెల్యే సినీ రంగంలో, రాజకీయ రంగంలో సేవా రంగంలో ఎనలేని సేవ చేస్తున్నారని కొనియాడారు. సేవారంగంలో బసవతారక క్యాన్సర్ ఆసుపత్రిలో బాధ్యతలు చేపట్టి అక్కడికి వచ్చే ప్రతి రోగికి ఆప్యాయంగా సేవలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ సిటీ ఉపాధ్యక్షుడు కొండా సుబ్బయ్య, టీడీపీ సీనియర్ నాయకురాలు లోకేశ్వర్‌రెడ్డి, ఉమాదేవి, వరప్రసాద్, సిటీ యువజన అధ్యక్షుడు మేకల వెంకటేష్, డివి జన్ ఇన్‌ఛార్జిలు సుధాకర్ యాదవ్, బండి జయశేఖర్, కొండ్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, కోయిలకుంట్ల శ్రీనివాసులు, రాయల్ కరీముల్లా పాల్గొన్నారు.

## ప్రమాదంలో రాజ్యాంగం

### - మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి

కడప వైద్యవిభాగం, జూన్ 10, ప్రభాతవార్త:



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రమాదంలో రాజ్యాంగం, రాజ్యాంగాన్ని కాపాడు కోవడంలో మహిళలు బాధ్యత అనే అంశంపై కడప జిల్లా స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో పై అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహిళా ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, సంచార జాతుల సంఘం అధ్యక్షురాలు రుద్రాక్షల ఇందిరాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ రోజు రోజుకు మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న దాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందన లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మహిళలు చైతన్యమై భారత రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే మహిళలు మరలా వంటింటికే పరిమితం అవ్వాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గురప్ప, ప్రజా సంఘాలు సోమన్న, జయరాం, అడ్వకేట్ ప్రభాకర్, పాస్టర్ మహేష్, సత్యరాజ్, రామాంజనేయులు, రోజామని, భాగ్యలక్ష్మి, పద్మావతి, మగ్బుల్ బాషా, కిరణ్, సత్యపాల్, రెడ్డన్న, స్వామినాథం, రవికుమార్, నాగరాజు, మహమ్మద్ మొహిద్దీన్, ఆంజనేయులు, సీఆర్ ప్రసాద్, మహిళా ఐక్యవేదిక రాయల సీమ అధ్యక్షురాలు భారతమ్మ, నంద్యాల జిల్లా కార్యదర్శి భాను, సిరిగిరి లక్ష్మి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గృహ ప్రవేశంలో పాల్గొన్న అతిరథ మహారథులు

ప్రొద్దుటూరు రూరల్ జూన్ 10, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదులోని తుక్కుగూడ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గృహ ప్రవేశ కార్యక్రమం శనివారం అట్టహాసంగా జరిగింది. ఈ గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నాయకులు హాజరై ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి, ఎమ్మెల్సీ స్నేహితుడు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి పాల్గొన్నారు.

## యాసిత్‌రెడ్డి మృతితో కోసువారిపల్లెలో విషాదం

తంబళ్లపల్లె, జూన్ 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెకు చెందిన మెడికల్ నారాయణరెడ్డి కుమారుడు యాసిత్‌రెడ్డి(17) శుక్రవారం మదనపల్లె నుంచి తన అమ్మమ్మ ఊరు పలమనేరుకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఈడిగపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. యాసిత్‌రెడ్డి మృతితో కోసువారిపల్లె పంచాయతీలో విషాధ చాయలు అలుముకున్నాయి. కుమారుడు మృతితో మెడికల్ నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మెడికల్ నారాయణరెడ్డి కుమారుడి మరణ వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యారు. శనివారం ఉదయం ఆయన కోసువారిపల్లె చేరుకొని యాసిత్‌రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. యాసిత్‌రెడ్డి భౌతిక కాయానికి అనసూయ నారాయణ రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఎర్రగుండ్లపల్లి శివారెడ్డి, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైకాపా నాయకులు నివాళులు అర్పించారు.

## తాను చదివిన పాఠశాలకే హెడ్మాస్టర్ అయ్యాడు

తంబళ్లపల్లె, జూన్ 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం మర్రిమాకుల పల్లి పంచాయతీకి చెందిన నాగ సుబ్బ రాయుడు తాను చిన్నతనంలో తమ పక్క పంచాయతీ కన్నెమడుగులోని జడ్పీ హైస్కూల్లో 6వ తరగతి నుంచి 10 వరకు చదివాడు. అయితే నేడు నాగ సుబ్బ రాయుడు మండలంలోని తంబళ్లపల్లె, గోపిదిన్నె, కోసువారిపల్లె జడ్పీ హైస్కూళ్లలో హెడ్మాస్టర్‌గా పని చేసి అక్కడ విద్యార్థుల చదువు పట్ల శ్రద్ధ చూపేలా చొరవ తీసుకొని సత్ఫలితాలు సాధించి జిల్లా స్థాయిలో ఉన్నతాధికారుల చేత ప్రశంసలు పొందాడు. తాను పుట్టి పెరిగిన ప్రదేశంతో పాటు చదువుకున్న పాఠశాల కావ డంతో కన్నెమడుగు హైస్కూలును ఆదర్శంతంగా తీర్చిదిద్దడానికి ఇక్కడికే రావ డంతో స్థానిక ప్రజలు పెద్దఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలకే హెచ్ఎంగా రావడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించడానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయనకు హైస్కూలు ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## కోడికత్తి, కోడిగుడ్డు డ్రామాలు వైసిపివే

### టిడిపి ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 10, ప్రభాతవార్త



నారా లోకేష్ యువగళం పాదయాత్రలో టీడీపీ లేవనెత్తిన 9 ప్రశ్నల్లో ఏ ఒక్క ప్రశ్నకు ఎమ్మెల్యే రాచమల్లు నుంచి ఇప్పటి వరకు సమా ధానం రాలేదని టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి పేర్కొ న్నారు. సమాధానం లేదు కనకనే కోడిగుడ్డుతో దాడి చేయించి రాజకీయం చేసి ప్రజల దృష్టి మరల్చాలని ప్రయత్నించాడన్నారు. ప్రజలు ఒకసారి ఈ విషయాలన్నీ గమనించాలన్నారు. మా పార్టీ యువనేత నారా లోకేష్ పాదయాత్ర సజావుగా జరగ కుండా టిడిపి కార్యకర్తలను రెచ్చగొట్టడం కోసము వైసీపీ పార్టీ వాళ్ళ పార్టీ ఫ్లెక్సీలు కట్టి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. ప్రతిపక్ష పార్టీ కార్యక్రమము ఉన్నప్పుడు, అధికార పార్టీ సహకరించక పోయిన పర్వాలేదు కానీ, ఇలా కావాలని గొడవలు సృష్టిం చే ప్రయత్నము చేయటము ఎంతవరకు సమంజస మన్నారు. ఎంపి అవినాష్ రెడ్డికి బెయిల్ వచ్చిందని హంగామా చేస్తూ, కర్ర సాము విన్యాసాలు చేసి కవ్వింపు చర్యలకు పాలుపడడం, పోలీసుల ద్వారా టీడీపీ కార్యకర్తలు ఫ్లెక్సీలు పెట్టుకోవద్దు అని అడ్డగించడం, కోడి గుడ్డుతో దాడి చెయ్యడం సబబా అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. శాంతి ప్రొద్దుటూరు అనే మా లక్ష్యానికి విఘాతము కలిగించటానికి ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడినా మా సంకల్పం, మనోబలం గట్టిదని, శాంతి ప్రొద్దుటూరు స్థాపనే మా ధ్యేయమన్నారు. కోడిగుడ్డుతో దాడి చేసిన వాళ్లు సెల్ఫీ ఇవ్వలేదని దాడి చేసారని అబద్ధపు ప్రచారం చేస్తు న్నారని, గత ఎన్నికలకు ముందు కోడికత్తితో దాడి చేయించుకొని సింపతీ పొందిన వైసీపీ పార్టీకి ఇలాంటి రాజకీయం చేయడం వెన్నెతో పెట్టిన విద్య అన్నారు. కోడిగుడ్డు విసరణ వ్యక్తి తమ పార్టీ నేతలతో సెల్ఫీ తీయిం చుకున్న మాత్రాన వారు టిడిపి కార్యకర్తలు కాదని, రస పుత్ర రజిని అనే మహిళ దొంగ నోట్ల కేసులో జైలుకు వెళ్లిందని, రసపుత్ర రజిని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డితో ఎంపి అవినాష్ రెడ్డి తో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డితో సెల్ఫీ దిగిందని, కేవలం సెల్ఫీ దిగినంత మాత్రాన ఆ మహిళ చేసిన నేరాలను తాము వైసీపీ పార్టీ వారిని ఆపాదించలేదన్నారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇప్పటికైనా ఇలాంటి అగైత్యాలు మాను కొని ప్రొద్దుటూరులో శాంతి నెలకొల్పేందుకు ముందుకు రావాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డికు అవమానం జరిగిందని వైసీపీ పార్టీ వాళ్లు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వి ఎస్ ముక్తియార్, ప్రొద్దుటూరు టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏపీఎండీసీలో జీఎస్టీ రూ. 86లక్షలు ఎగవేతపై ప్రక్షాళన

### - ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్ నిర్వాకం

### - మరో ఉద్యోగిపై వేటుకు రంగం సిద్ధం కాబోతోందా?

ఓబులవారిపల్లె, జూన్ 10, ప్రభాతవార్త:



మంగంపేట ఏపీఎండీసీ ప్రాజెక్టులో తవ్వే కొద్దీ రోజు రోజుకు అక్రమాలు బయట పడుతున్నాయి. లాభాలలో రాష్ట్రానికి కోట్లాది రూపాయలు గడిస్తున్నా అందులో పని చేస్తున్న కొంత మంది ఉద్యోగుల నిర్వాకంతో సంస్థకు చెడ్డపేరు తీసుకురావడంతో పాటు వారి స్వలాభాలకు బాటలు వేసుకుంటూ లక్షలాది రూపాయలు కాజేస్తున్నారనే విమర్శలు మెండుగా ఉన్నాయి. ఓ కాంట్రాక్టరు నిర్వాకంతో అక్కడ పనిచేస్తున్న ఇరువురు ఉద్యోగుల మధ్య ఒప్పందాలు కుదుర్చుకుని రూ.86లక్షల జీఎస్టీని ప్రభుత్వానికి పన్నులు చెల్లించకపోవడంతో ఉన్నతోద్యోగి అకౌంట్ సెక్షన్ హెడ్‌ను సస్పెండ్ చేశారు. అదే తరహాలో అక్కడ పనిచేస్తూ మెయింటెనెన్స్ చేస్తున్న ఓ ఉద్యోగిని విచారించి ఆ ఉద్యోగిపైన కూడా సస్పెండ్ వేటు వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా నిజా నిజాలు అధికారులకు తెలియజేసి జీఎస్టీ రూపంలో ఉన్న ఎగవేత సొమ్మును తిరిగి చెల్లిస్తే ఉద్యోగాలు నిలబడతాయని లేకపోతే ఉద్యోగాలు ఊడతాయని అలాగే కఠిన చర్యలకు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా 16 నెలలుగా జీఎస్టీ బిల్లులు చెల్లించకున్నా ఏమి చేస్తున్నట్లు అని వారిపై పలు విమర్శలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికైనా జీఎస్టీ రూపంలో కాజేసిన సొమ్మును తిరిగి సంస్థకు అప్పజెప్పి తప్పు ఒప్పుకొని వివరాలు ఇవ్వాలని మరో పక్క అధికారులు తెలుపుతున్నారు. ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా కారకులైన వారిని కఠినంగా శిక్షించి జీఎస్టీ సొమ్ము రికవరీ చేయించాలని కార్మికులు, కార్మిక నాయకులు, ఆర్థిక శాస్త్రవేత్తలు అధికారులను కోరుతున్నారు.

# సచివాలయాలు పూర్తయ్యేది ఎప్పుడు?

## మండలంలో 11 పంచాయతిల్లోని సచివాలయాల నిర్మాణం అసంపూర్ణం

## అరకొర నిధులతో సగం పనులు

## ప్రభుత్వం ఏర్పడి 4 సంవత్సరాలు పూర్తయినా సచివాలయాల నిర్మాణం పూర్తి కాలేదు

నందలూరు, జూన్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ప్రజలకు చేరువులో ఉండి ప్రజా సమస్యలను తీర్చేదిశలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాల్లో కొన్ని వేలమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి, వారికి ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, పంచాయతి పరిధిలోని 2 వేల మంది ప్రజలకు ఒక సచివాలయం ఉండేవిధానాన్ని తీసుకురావడం జరిగింది. ఉద్యోగుల కల్పనలో మాత్రం ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఒక సచివాలయం 10 నుంచి 15 మంది ఉద్యోగులను భర్తీ చేయడం జరిగింది. వారికితోడుగా వాలంటరీ వ్యవస్థతో ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల సమస్యలు త్వరగా తీర్చాలనే ఉద్ధేశ్యంతో వీరిని భర్తీ చేయడం జరిగింది. నందలూరు మండలంలో ఉన్న 11 పంచాయతిల్లో ఒకటి రెండు పంచాయతిల్లో మాత్రమే సచివాలయాలు పూర్తిస్థాయిలో తయారు చేసి అక్కడి నుండి కార యక్రమాలు నిర్వహిస్తున్నారు. మిగిలిన అన్ని పంచాయతిల్లో సచివాలయాల పనులు అసంపూర్ణంగా, ప్రారంభానికి నోచుకోక నిర్వీర్యంగా ఉన్నాయి. ఇప్పటికి సచివాలయాల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌లకు సగం కూడా బిల్లులు రాలేదని వారు అంటున్నారు. ప్రభుత్వం ఏర్పడి 4 సంవత్స రాలు పూర్తయి 5 సంవత్స రం జరుగుతున్న నేపథ్యంలో ఈ సచివాలయాల నిర్మాణం ప్రశ్నార్థకంగా మారింది. కాంట్రాక్టర్లు కొంతమంది వచ్చిన నిధులకన్నా ఎక్కువ నిధులు పెట్టి పనులు చేపట్టామని, ఇంతవరకు బిల్లులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. దీనికితోడు ఏ పంచాయతి పరిధిలో అక్కడే ప్రజలకు చేరువగా సచివాలయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సూచనలు జారీ చేసినప్పటికి మండలంలోని నందలూరు-2 సచివాలయం, నాగిరెడ్డిపల్లె-2 సచివాలయాలను గ్రామాలకు 5 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయడం గమనార్హం. ప్రజలకు చేరువలో ఉండి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని ఉద్ధేశ్యంతో ఈ సచివాలయాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికి సచివాలయాల పనులు పూర్తిస్థాయిలో జరగకపోవడం, సంబంధించిన అధికారులకు వీటిపై అవగాహన లేకపోవడం చూస్తుంటే పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేపడతారా లేక అలాగే నిలుపుదల చేస్తారా అన్న ఆలోచనలో ప్రజలు ఉన్నారు. ఏది ఏమైనప్పటికి ప్రభుత్వం చెప్పే ముందస్తు ధోరణిలో భాగంగా పనులు జరగకపోవడం శోచణీయం.

## శ్రీవారి ఆలయానికి ఎంపి మిథున్‌రెడ్డి రూ.1 లక్ష విరాళం



గాలివీడు, జూన్ 10ప్రభాతవార్త:

మండల కేంద్రం స్థానిక పెద్దూరు బ్రాహ్మణవీధిలో వెలసిన శ్రీవారి ఆలయ పున: నిర్మాణం నిమిత్తం రాజంపేట ఎంపి మిథన్‌రెడ్డి రూ.1 లక్ష రూపాయలు విరాళంగా అందించారు. గత మాసంలో ఎంపిని కలిసిన కమిటీ సభ్యులు ఆలయ చరిత్ర, స్థల పురాణం, అన్నమాచార్యుల చేతి కీర్తించబడిన చారిత్రక నేపథ్యం వంటి విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ప్రకటించారు. అనంతరం కమిటీ సభ్యుల కృషిని అభినందించారు. విరాళంగా ప్రకటించిన నగదు మొత్తాన్ని శనివారం తిరుపతిలోని ఆయన కార్యాలయంలో కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత రక్షణకు - దిశ యాప్ ఎస్పీ గంగాధర్ రావు



రాయచోటి టౌన్, జూన్ 10 ప్రభాతవార్త :

మహిళల భద్రత రక్షణకు దిశ దిశ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుం దని ఎస్పీ ఆర్ గంగాధర్ రావు తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం జిల్లాలోని మహిళా పోలీసులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ, వార్డు మహిళా పోలీసులు కలిసి మహిళలు, యువతకు దిశా యాప్ పై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ, దిశ యాప్ ఆవశ్యకతను వివరించి, వారి స్మార్ట్ ఫోన్స్‌లో యాప్ రిజిస్ట్రేషన్ చేయించి, ఆపద సమయంలో దిశా ఎస్ ఓ ఎస్ బటన్ ఉపయోగించి తక్షణమే పోలీసుల సహాయం ఎలా పొందాలో మహిళల రక్షణ కొరకు దిశ యాప్ విశిష్టత పై అవగాహన కల్పించాలన్నారు. ఆపద సమయంలో ఈ దిశ యాప్ ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని, దిశ ఎస్ ఓ ఎస్ బటన్ ప్రెస్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు చేరుకొని ఆదుకుంటారని, అలాగే ఒంటరిగా ఆటోలు, ఇతర వాహనాలలో ప్రయాణించే వారు ట్రాక్ మై ట్రావెల్ అను ఆప్షన్ వినియోగించుకుంటే, వారు వెళ్లే రూట్‌ను ట్రాక్ చేస్తామన్నారు. ఆ వాహనం సరియైన మార్గంలో వెళ్ళనిచో వెంటనే సంబంధిత ప్రాంతపు పోలీసులను అప్రమత్తం చేయడం జరుగుతుందని తెలియజేశారు. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరితో ఈ దిశా యాప్ డౌన్లోడ్ చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోని ఆపద సమయంలో వినియోగించు కొనేలా మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ మహిళా పోలీసులను ఆదేశించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా లోన్ యాప్స్, ఆన్లైన్ జాబ్ ఫ్రాడ్స్ ద్వారా జరిగే మోసాల గురించి తెలియజేస్తూ ప్రజలకు అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డాక్టర్ వి.బి.రాజ్ కమల్, సైబర్ క్రైమ్ ఎస్.ఐ బాలకృష్ణ, దిశా ఎస్ఐ బిందు మాధవి పాల్గొన్నారు.

## సుదర్శన్ చక్రానికి...స్పీడ్ బ్రేక్

### అధికారి తీరుపై...అధినేత ఆగ్రహం..?

రాజంపేట, జూన్ 10 ప్రభాతవార్త :

మంగంపేట ముగ్గురాళ్ళ గనుల ప్రాజెక్ట్ లో బ్రేకులేకుండా స్పీడు గా పరుగేడుతున్న సుదర్శన్ చక్రానికి స్పీడ్ బ్రేక్ పడ్డట్లు తెలిసింది. సి. పి. ఓ సుదర్శన్ రెడ్డికి ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనువాసులు గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది వివరాలలోకి వెళితే గత వారంరోజుల నుంచి, ఎస్. ఎస్. డి. అవుట్ సోర్సింగ్, ప్రభుత్వం కు కొన్ని నెలలుగా చెల్లించని రూ.86లక్షల వ్యవహారం, చినుకు, చినుకు గాలివానగా మారింది. దీంతో సంస్థ లోని అకౌంట్ సెక్షన్ లోపని చేసే హెడ్ మెడకు చుట్టుకొని ఆయన సస్పెండ్ కు దారి తీసింది. చేయని పాపానికి శిక్ష పడిందని ఆ అధికారి ఆయన కుటుంబం బాధ పడుతూ కుంగి కుమిలి పోతు తోటి సహచర ఉద్యోగులోనూ, ఆయన సెక్షన్ లో ఆయన కింద పని చేసే ఉద్యోగులు లోను ఇరుగు, పొరుగు వారికి ముఖం చూపించ లేక కుటుంబ సభ్యులము బాధపడు సమయంలో పైళ్ళు తీసుకొని పోయారనే నెపం మోపి సస్పెండ్ అయిన అకౌంటెంట్ హెడ్ ఇంటికి సి. పి. ఓ. సుదర్శన్ రెడ్డి పోలీసులు ను పంపి వారిని పైళ్ళు ఎక్కడ అని పోలీసులు వ్యవహరించిన దౌర్జన్య తీరు వారిని భయభ్రాంతులకు గురిచేసి, నలుగురిలో అవమానం చేశారని, అక్టౌటంట్ హెడ్ రమణ మరికొంత ఉద్యోగులు స్థానిక ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనువాసులు దృష్టికి శనివారం తీసుకెళ్లి నట్లు తెలిసింది. దీంతో సి. పి. ఓ. ను పిలిచి ఎమ్మెల్యే అధికారి పాలన అందరిని మెప్పించే విధంగా ఉండాలిగాని, అందరిని భయపెట్టే విధంగా ఉండకూడదు అన్నారు. సి. పి. ఓ. గా మీరు బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి మీరు వ్యవహరిస్తున్న తీరు అందరని దడపుట్టిస్తుందని, ఉద్యోగాలు ఉంటాయో, ఊ డతాయోననే భయంతో గుండెలు అరచేత పట్టుకొని పనులు చేస్తున్నామనే కంప్లైంట్లు వచ్చాయన్నట్లు తెలిసింది. స్టాఫ్ తో మమేకమై మంచిగా పని చేయించి ముగ్గురాయి అభివృద్ధి చేసి మంచి పరిపాలన అధికారిగా పేరు తెచ్చుకోవాలిగాని, సంస్థలో పనిచేసే ఉద్యోగుల పంతాలు ప్రతికారం లకు పోవద్దన్నట్లు తెల్పింది.అధికారిగా వ్యక్తి గత ప్రతి కారాలకు పోవద్దని ఇలాంటి వ్యవహారాలపై స్పీడు తగ్గించి చోరికి గురవుతున్న ముగ్గురాయి అరికట్టేందుకు చర్యలు తీసుకొని సంస్థకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే సి. పి. ఓ. సుదర్శన్ రెడ్డి స్పీడుకు స్పీడు బ్రేకులు వేసి సుతి మెత్తగా మందలించినట్లు తెలిసింది.

## వినియోగదారులకు కరెంట్ షాక్




రాయచోటి టౌన్, జూన్ 10 ప్రభాతవార్త :

కరెంటు బిల్లులు వినియోగదారులకు షాక్ ఇస్తున్నాయి పెంచిన కరెంటు చార్జీలు ఈ నెల నుంచి ఇస్తున్న బిల్లులో వస్తున్నాయి చార్జీల ప్రభావంతో బిల్లులు డబల్ మూత మోగుతున్నాయి. వాటిని చూసి వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. డొమెస్టిక్ కేటగిరీలో రెండు స్లాబులు మినహా అన్ని స్లాబుల్లో యూనిట్ కు 50 పైసలు చొప్పున మిగతా వాటికి రూపాయి చొప్పున చార్జీలు పెంచినట్లు రాష్ట్ర సర్కార్ చెప్పింది ఒకేసారి మూడింటికి సంబంధించి చార్జీలు కరెంట్ బిల్లులు కలపడంతో భారీగా కరెంట్ బిల్లు కట్టవలసిన పరిస్థితి నెలకొంది. ఎండలు మండుతుంటే మరో పక్క కరెంట్ బిల్లులు మండుతున్నాయి ఫ్యాన్లు ఏసీలు, కూలర్లు ఎక్కువగా వేస్తున్నాం కదా అందుకే బిల్లులు పెరిగాయేమో అనుకుంటే తప్పు. ఎందుకంటే అసలు వాడకం బాదుడుకు తోడు రకరకాల పేర్లతో అదనంగా బాదే బాదుడు పెరిగిపోయింది. ప్రస్తుతం వినియోగదారుల నుంచి మూడు ఇంధన సర్దుబాటు చార్జీలను వసూలు చేస్తున్నారు. జగన్ సర్కారు పేద, దిగువ మధ్యతరగతి, మధ్యతరగతి, ధనిక అనే తేడా లేకుండా అందరినీ సమానంగా బాదేస్తుంది. రోజంతా కరెంటు ఇస్తున్నామని గొప్పలకు పోతూ ఆ భారం అంతా జనం పైనే వేస్తుంది. ఎప్పటికప్పుడు వడ్డిస్తున్న సర్దుబాటుకు తోడు ఇంధన సర్ చార్జీ, కన్జ్యూమర్ చార్జి, ఎలక్ట్రిసిటీ డ్యూటీ, ఇలా రక రకాల పేర్లతో షాకులు ఇస్తున్నారు. వెరసి మొత్తం బిల్లులో కరెంటు వాడకం చార్జీలకు సమానంగా ఇతర చార్జీలు కనిపిస్తున్నాయి. ఇప్పటిదాకా ఇంధన సర్దుబాటు చార్జీ నెలకు 200 యూనిట్లు పైబడి కరెంటును వాడే వారిపైనే పడుతుందని సామాన్యులు భావిస్తున్నారు. కానీ ఇప్పుడు సగటు వినియోగదారుడు పైన ఆ భారం పడుతుంది. ప్రతిపక్షంలో ఉండగా బాదుడే బాదుడు అని రాగాలు తీసిన జగన్ ఇప్పుడు అంతకుమించి బాదుడు వేస్తున్నారని జనం మండిపడుతున్నారు. ఎప్పుడో వాడిన కరెంటుకు తక్కువ చార్జీ వసూలు చేయడం జరిగిందని, ఇప్పుడు డబ్బులను వసూలు చేయడం ఇంధన సర్దుబాటు పేరుతో వసూలు చేస్తున్నారు ప్రస్తుతం మూడు సర్దుబాటు చార్జీలను వసూలు చేస్తున్నారు 2021 మే నెలలో కొనుగోలు చేసిన విద్యుత్ ధరల సర్దుబాటు తో పాటు కొత్తగా ఒక నెల సర్దుబాటును తదుపరి నెలలోనే బాదేయాలన్న విధానం అమలులోకి రావడంతో ఒకేసారి త్రిబుల్ షాక్ తగిలింది ఇప్పటికే ఉన్న రెండు సర్దుబాటు చార్జీలకు గత నెలలో కొనుగోలు చేసిన విద్యుత్ చార్జీల సర్దుబాటు కలిపి జూన్ బిల్ వచ్చింది విద్యుత్తుకు నెలకొన్న డిమాండ్ నేపథ్యంలో భారీ ధరలతో కరెంటును కొంటున్నారు. ఇలా మే నెలలో అధిక ధరలతో కొన్న మొత్తాన్ని జూన్ బిల్లులో కలిపేశారు ఇలా ఒక్కసారిగా మూడు ఇంధన సర్దుబాటు చార్జీలను బిల్లుల్లో కలపడంతో భారీగా కరెంట్ బిల్లు చెల్లించవలసిన పరిస్థితి నెలకొంది. సామాన్య మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ బిల్లుల పేరుతో భారీ భారం పడింది.

## చిన్నారులకు మొదటి విద్యే ప్రధానం

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు




చిన్నారులకు మెడల్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల, ధ్వజారెడ్డి, తోట శివసాయిలు

రైల్వేకోడూరు రూరల్, జూన్ 10 ప్రభాతవార్త

చిన్నారులకు బాల్యదశ నుంచే అభ్యసించిన విద్య అత్యంత ప్రధానమని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన విదేశాల నుండి వచ్చిన సందర్భంలో పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులో అనుదీప్ ఇంగ్లీషు డ్రీమర్ అకాడమి నందు స్పోకెన్ ఇంగ్లీషులో అత యంత ఉన్నత విద్యను ఉత్తమంగా పొందినందుకు పలువురు విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్యదశ నుంచే చిన్నారులకు మెరుగైన విద్యను అందించేదిశగా సంబంధిత అధ్యాపక బృందం కృషి చేయాలని ఆయన అన్నారు. ముఖ్యంగా గోల్డ్ మెడల్స్ అందుకోవడంలో చిన్నారుల ప్రతిభకు నాందిగా చెప్పవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, నాగేంద్ర, సుధాకర్‌రాజు, రమేష్, రమణారెడ్డి, సిద్దయ్య, రవి, రాజారెడ్డితో పాటు సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, ఆనాల చెంగల్‌రెడ్డితో పాటు పలువురు వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 15 లీటర్లు సారా, 800 లీటర్ల ఊట ధ్వంసం... కేసు నమోదు



కేవి.పల్లె, జూన్ 10 ప్రభాతవార్తః

మండలంలోని దిగువవగల్ల తాండా గ్రామం చుట్టుపక్కల గల అటవీ ప్రాంతం లో దాడులు చేయగా సుమారు 800 లీటర్ల బెల్లం ఊట, 15లీటర్ల సారా ధ్వంసం చేసి కేసు నమోదు చేశామన్నారు. దాడులలో పీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది సుధాకర్, సురేష్ పాల్గొన్నారు.

## వేసవి సెలవులను పొడగించాలి: ఏఐఎస్ఎఫ్




రాయచోటి, జూన్ 10ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను జూన్ 12 నుండి ప్రారంభం చేయాలని ఇచ్చిన ఆదేశాలను ఎండలు దృష్ట్యా పాఠశాలలకు మరో పది రోజులు సెలవులను పొడిగించాలనిఏఐఎస్ఎఫ్ అన్నమయ్యజిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత రెండుమూడు రోజులుగా రాష్ట్రంలో వడగలుపులు ఎక్కువై ఉష్ణోగ్రతలు ఎక్కువ అవుతున్న తరుణంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తల్లిదండ్రులు ఎండలకు భయపడి విద్యార్థులను పాఠశాలలకి పంపాలా వద్ద అనే ఆలోచనలో ఉన్నారన్నారు. తక్షణమే పాఠశాలల కమిషనర్, పాఠశాల సెలవులను కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థులను, తల్లిదండ్రులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నారాయణ, లోకేష్, నందు, హేమంత్‌లు పాల్గొన్నారు.

## అన్ని ధానాల్లో కన్నా అన్నదానం మిన్న

### - అధ్యక్షులు లయన్ షేక్ మహమ్మద్



రామాపురం, జూన్ 10ప్రభాతవార్త:

అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్నఅని లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అన్నారు. శనివారం మండలంలోని బండపల్లి సమీపంలో ఉన్న ప్రేమాలయంలో వడ్లమూడి వెంకట పుష్‌తేజ్‌నాయుడు 5వ వర్ధంతి సందర్భంగా ఆయన తండ్రి వి. రమేష్‌నాయుడు ఆర్థిక సహాయంతో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలని, ప్రజాసేవ చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి.ఎస్. హరినాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు లయన్ వి. హరీష్ చంద్, దాత కుటుంబసభ్యులు తల్లి వి.ప్రశాంతి, తమ్ముడు వి. ప్రణదీప్‌కుమార్‌నాయుడు, ప్రేమాలయం మేనేజర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అతి సాధారణ విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు అభినందనీయం

### - పిఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగరాజ



కరస్పాండెంట్ తలారి రత్నంను సత్కరిస్తున్న పిఎన్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగరాజ.

బద్వేలు అర్బన్, జూన్ 10 ప్రభాతవార్త :

రత్నం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో అతి సాధారణ విద్యర్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు కరస్పాండెంట్ తలారి రత్నం నిరంతరం కృషి చేయడం అభినందనీయమని పిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పెసల నాగరాజ అన్నారు. శనివారం రత్నం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ తలారి రత్నం జన్మదిన సందర్భంగా పెసల నాగరాజ ఫౌండేషన్ అధ్యక్షులు నాగరాజ వారి గురువు అయిన తలారి రత్నంచే కేకు కట్ చేయించి శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెసల నాగరాజ మాట్లాడుతూ ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యా బోధన అందిస్తూ వారు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా విద్యార్థులు విద్యాభివృద్ధికి కృషి చేయడం ఎంతో సంతోషకరం అన్నారు. అతి సాధారణ విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు విద్యార్థులు సాధించారంటే పాఠశాలలో క్రమశిక్షణ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యా బోధనలు చేయడమే నిదర్శనం అన్నారు. రాబోవు రోజులలో కూడా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సి.వి. నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య, శ్రీ సాయి చరిత స్కూల్ తోట రాము మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 7 సార్లు విద్యుత్తు ఛార్జిలను పెంచిన వైసిపి

### పంతగాని నరసింహప్రసాద్



రైల్వేకోడూరు రూరల్, జూన్ 10 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పరిపాలన చేపట్టినప్పటి నుండి దాదాపు ఏడుసార్లు విద్యుత్తు ఛార్జిలను పెంచి ప్రజలకు పెనుభారంగా తయారైందని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ అన్నారు. శనివారం రైల్వేకోడూరు పట్టణంలోని ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనయుడు వైఎస్ అవినాష్‌రెడ్డికి చెందిన విద్యుత్తు పరికరాల కొనుగోలులో తమ్ముడిని ఆదాయ మార్గానికి ఎంచుకున్న విధంగా విద్యుత్తు పరికరాలను కొని విద్యుత్తు అధికారులను దివాలా తీస్తూ ఏడుసార్లు విద్యుత్తు బిల్లులు పెంచి ఒక్కొక్క బిల్ సర్‌ఛార్జి 30 రూపాయలు లాగుతున్నారని ఆయన విమర్శించారు. 2014 నుంచి 2019 వరకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏనాడు ప్రజలపై విద్యుత్తు బిల్లులు పెంచలేదని అన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని మరలా ముఖ్యమంత్రిగా తెలుగుదేశంపార్టీ అధినాయకులు నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుంటే రాష్ట్రంలో ప్రజలు సుభిక్షంగా ఉంటారని అన్నారు. లేకుంటే సామాన్య ప్రజల బతికే పరిస్థితులు లేవన్నారు. రాజంపేట నియోజకవర్గంలో నారా లోకేష్ యువగళానికి ప్రజలు నీరాజనాలు కురిపిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, కూని చంద్రయ్య, డి.అమర్, అజయ్‌సత్య, హరి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గృహాలకు బిల్లులను విడుదల చేయాలి

కలకడ, జూన్ 10 ప్రభాతవార్తః

మండల ఎంపీపీ ఎం.శ్రీదేవి రవి కుమార్ శర్వానీలో విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పరిషత కార్యాలయం నందు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారన్నారు. ఈసందర్భంగా ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కోసం మంజూరు చేసిన జగనన్న ప్రభుత్వ పక్కాగృహాలకు పూర్తైన వారికి బిల్లులను విడుదల చేయాలని, సీపీసీలోను పాఠశాలల్లోను ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరినట్లు ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ తెలిపారు.

## యువగళం పాదయాత్రకు సుండుపల్లి టిడిపి నేతలు



సుండుపల్లి, జూన్ 10ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర రాజంపేట నియోజకవర్గం సిద్దవటంకు వచ్చిన సందర్భంగా అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు వై. భగవాన్, సహాయరెడ్డి తెలుగదేశం పార్టీ అధికార ప్రతినిధి చిట్టెం రామచంద్ర ఆధ ్వర్యంలో సుండుపల్లి మండలం టిడిపి నేతలు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. నారా లోకేష్‌బాబును కలిసి ఆయనకు సంఘీభావంగా పాదయాత్రలో పాల్గొన్నారు. భగవాన్ సహాయరెడ్డి చిట్టెం రామచంద్ర నారా లోకేష్‌బాబును కలిశారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు అండగా ఉండాలని వారికి భరోసా ఇవ్వాలని లోకేష్ బాబు సూచించారు. వైసిపి ప్రభుత్వంలో అవినీతి, ఆరాచకాలు ధరల పెరుగుదల ప్రజలకు వివరించాలని, అలాగే టిడిపి మేనిఫెస్టో ప్రజలకు వివరించాలని లోకేష్‌బాబు సూచించారు.

## ప్రకృతి వ్యవసాయ రైతులకు ఉచితంగా స్ప్రేయర్లు పంపిణీ



రామాపురం, జూన్ 10ప్రభాతవార్త:

మండలంలోని నల్లగుట్టపల్లె హరిజనవాడ బండపల్లి దిగు హరిజనవాడకు చెందిన పది మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ యాంకర్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రంకు చెందిన శాస్త్రవేత్త సమస్యరక్షణ విభాగానికి చెందిన డాక్టర్ శిల్పకళ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పదిమంది రైతులకు చార్జింగ్ స్ప్రేయర్లను శనివారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా చేసే రైతులను అన్ని విధాలుగా సహకరిస్తామని ఆమె తెలిపారు. ఈ స్ప్రేర్లను చార్జింగ్ స్ప్రేర్ల ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ పంటకు వాడుకోవచ్చని ఆమె తెలిపారు. అనంతరం యాంకర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరించమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## నాపై ఆరోపణలు నిరూపిస్తే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా

### ఐదెకరాల భూమి తప్ప నాకేమి లేవు

### ఎవరో ఇచ్చిన స్క్రిప్టుతో లోకేష్ విమర్శలపై మండిపడ్డ మేడా




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, జూన్ 10 ప్రభాతవార్త

రాయచోటి నియోజకవర్గంలో అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు నిరూపిస్తే శాశ్వతంగా తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని అందుకు నువ్వు సిద్దమా అంటూ తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సవాల్ విసిరారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోయేందుకు తనకేమి సంబంధం అని ప్రశ్నించారు. ఇసుక మాఫీయాకు తనకు ఎలాంటి సంబంధాలు లేవన్నారు. జెపి సంస్థ కాంట్రాక్టు చేస్తుంటే తనపై ఆరోపణలు చేయడం లోకేష్‌కు తగదన్నారు. తాను కాని, తమ కుటుంబ సభ్యులుకాని ఇసుక అక్రమ తరలింపులో సంబంధాలున్నట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమేనన్నారు. 2 వేల ఎకరాలు తమ కుటుంబం ఆక్రమించినట్లు చెప్పడం శోచణీయమన్నారు. తనకు ఐదెకరాలు ఇచ్చి మిగతా భూమి తీసుకోవచ్చు అన్నారు. కుటుంబ సభ్యులకు భూములు ఉంటాయని, ఇతరుల పేర్లతో ఉన్న భూము లకు తమకేమి సంబంధం అన్నారు. ఎవరో ఇచ్చిన స్క్రిప్టు చదివి తనపై ఆరోప ణలు చేయడం సరికాదన్నారు. దొడ్డిదారిన రాజకీయాలకు వచ్చిన లోకేష్ కనీస పరిజ్ఞానం లేకుండా విమర్శలు చేయడం పట్ల మండిపడ్డారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్రలు చేయాలే తప్ప విమర్శలు చేయడం సరికా దన్నారు. లోకేష్ చేస్తున్న పాదయాత్ర యువగళం కాదని.. యమగళమని వ్యా ఖ్యానించారు. విలేకరుల సమావేశంలో వైకాపా నేతలు బొల్లినేని రామ్మోహన్ నాయుడు, పసుపులేటి సుధాకర్, జె.క్రిష్ణారావు, జివి సుబ్బారెడ్డి, వద్దే రమణ, మందరం గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




